RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :214 మంగళవారం , నవంబర్ 25, 2025, పేజీలు -20 వెల :5/-

## తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి

- అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి
- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. -మిగతా2లో

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం



### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
### హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు.2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో -2లో

## ఐబొమ్మ రవి కన్ఫెషన్ రిపోర్ట్‌లో విస్తుపోయే విషయాలు..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐబొమ్మ రవి కేసులోక కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రవిది మొదటి నుంచి క్రిమినల్ మెంటాలిటీ అని కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. స్నేహితుడి గుర్తింపు కార్డులతో అతడు నేరాలకు పాల్పడే వారని చెప్పారు. ఈ కేసులో ఐబొమ్మ రవి భార్యను సైతం విచారించామని తెలిపారు. భార్య, పిల్లలను చిత్రహింసలకు గురి చేసేవాడని పేర్కొన్నారు. రవి ప్రవర్తన నచ్చక పోవడంతో భార్య విడాకులు ఇచ్చిందన్నారు. పోస్టర్ డిజైన్ చేసినందుకు నిఖిల్‌కు ప్రతి నెల రూ. 50 వేలు రవి చెల్లించేవాడని చెప్పారు.ఐబొమ్మ సైట్‌లో బెట్టింగ్ బగ్ పెట్టడం ద్వారా రవికి లక్ష వ్యూస్‌కు 50 వేల డాలర్లు వచ్చేవని కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు వెల్లడించారు. -మిగతా2లో

## మహిళా స్వయం సహాయక సంఘాలకు
# 304 కోట్లు

### విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
### అధికారులతో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం -మిగతా2లో

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. -2లో

## రూపాయి పతనంపై మండిపడ్డ కాంగ్రెస్

### ఆనాటి విమర్శల వీడియోను పోస్ట్ చేసిన జైరామ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. -మిగతా2లో

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

### సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసం -మిగతా2లో



## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ముంబయి నుంచి డెహ్రాడూన్ కు బయల్దేరిన ఇండిగో 6ఇ5032 విమానాన్ని మార్గం మధ్యలో ఆకస్మాత్తుగా ఓ పక్షి ఢీకొంది. అప్రమత్తమైన పైలట్.. వెంటనే విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు.ఈ క్రమంలో విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికార ప్రతినిధి ఒకరు అధికారికంగా -మిగతా2లో

## తిరుచానూరులో అంగరంగ వైభవంగా రథోత్సవం

### రథమండపంలో శాస్త్రోక్తంగ్రా స్నపన తిరుమంజనం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. 2లో

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం



### రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఆరుగురు దుర్మరణం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని -మిగతా2లో

## డాక్టర్‌కు వీసా నిరాకరణతో ఆత్మహత్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

వీసా రాకపోవడంతో ఓ వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. హైదరాబాద్ పద్మారావు నగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. కొద్ది రోజుల క్రితం డాక్టర్ రోహిణికి వీసా నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె మనస్థాపం చెంది నిద్రమాత్రలు మింగినట్లు 2లో

## ఐబొమ్మ రవి కన్ఫెషన్ రిపోర్ట్‌లో విస్తుపోయే విషయాలు..

-మొదటిపేజీ తరువాయి: 50 వేల డాలర్లు వచ్చేవని కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఐబొమ్మ రవి ఐదురోజుల పోలీస్ కస్టడీ ముగిసిది. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు అతడికి వైద్య పరీక్షలు చేయించి.. సోమవారం నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ ఐదు రోజుల కస్టడీలో రవి వెల్లడించిన కీలక విషయాలను కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పొందుపరిచారు. రవిపై ఐదు వేర్వేరు కేసులు నమోదు చేశారని ఆయన తరపు న్యాయవాది శ్రీనాథ్ తెలిపారు. ఈ కేసుల్లో ఒక్కదానిలో మాత్రమే కోర్టు రిమాండ్ విధించి.. విచారణ నిమిత్తం ఐదు రోజుల కస్టడీకి అప్పగించిందని చెప్పారు. రవి తరపు న్యాయవాదులు ఇప్పటికే కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరగనుంది.

## రూపాయి పతనంపై మండిపడ్డ కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి: 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు.022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి: సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి: ఆ సమయంలో విమానంలో సుమారు 186 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ప్రత్యామ్నాయంగా మరో విమానం ద్వారా సర్వీసును పునరుద్ధరించింది ఎయిర్‌ఇండియా. ఈ స్వల్ప విరామంలో ప్రయాణికులకు విమానయాన సిబ్బంది అల్పాహారం అందించినట్టు అధికారులు తెలిపారు.

## తిరుచానూరులో అంగరంగ వైభవంగా రథోత్సవం

-మొదటిపేజీ తరువాయి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. అనంతరం అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వవాహనంపై దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## డాక్టర్‌కు వీసా నిరాకరణతో ఆత్మహత్య

-మొదటిపేజీ తరువాయి: వీసా రాకపోవడంతో ఓ వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. హైదరాబాద్ పద్మారావు నగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. కొద్ది రోజుల క్రితం డాక్టర్ రోహిణికి వీసా నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె మనస్థాపం చెంది నిద్రమాత్రలు మింగినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రోహిణి గదిలో సూసైడ్ నోట్ లభ్యమైంది. వైద్యురాలు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోహిణి మృతదేహానికి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. గుంటూరులో ఆమె అంత్యక్రియలను కుటుంబ సభ్యులు పూర్తి చేశారు.

# తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి: కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి: ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

-మొదటిపేజీ తరువాయి: మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చె÷-లలెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమీషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి: మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భాం-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తిరుమల ఘాట్ రోడ్డు కారు బోల్తా

**-స్వల్ప గాయాలతో బయపడ్డ భక్తులు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో కారు బోల్తాపడి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారులోని భక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది.తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని రెండో కిలోమీటర్ మైలురాయికి సమీపంలో ఈ ఘటన జరిగింది. కారు బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన కారు పక్కన ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో కారు పల్టీలు కొట్టి తలకిందులుగా పడిపోయింది.కారులో ఉన్న నలుగురు ప్రయాణికులను తమిళనాడుకు చెందిన భక్తులుగా గుర్తించారు. అయితే కారులో వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం కారణంగా ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారు బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో తిరుమల వెళ్లే భక్తుల వాహనాలకు మరింత ఆలస్యం ఏర్పడింది. ఈ ఘటనపై స్పందించిన అధికారులు వెంటనే ట్రాఫిక్ సమస్యను తీర్చారు. గాయపడిన భక్తులను ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. కారు బోల్తా పడింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీనంతో ఘాట్ రోడ్డు పై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారులో తమిళనాడు భక్తులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. కారులోని వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# మట్టిలో మాణిక్యం! రాష్ట్ర కుస్తీలో స్వర్ణ కిరీటం: మదర్ థెరిస్సా స్కూల్ విద్యార్థిని పి. నితికకు అపూర్వ విజయం!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 24:

మంచిర్యాల జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెడుతూ, లక్షెట్టిపేట మండలంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాల గర్వించదగిన విద్యార్థిని పి. నితిక అద్భుతమైన ప్రదర్శన చేసింది. రాష్ట్ర స్థాయి కుస్తీ (రెజ్లింగ్) పోటీల్లో ప్రత్యర్థులను చిత్తుచేసి, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది!

**ఛాంపియన్షిప్ విశేషాలు**

పోటీ వేదిక: తెలంగాణ పాఠశాల విద్యా విభాగం మరియు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) సంయుక్తంగా నిర్వహించిన 17వ SGF అంతర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు మరియు ఎంపిక 2025-26.

**నితిక పోరాటం:**

మట్టి అరేనాలో నితిక ప్రదర్శించిన పట్టుదల, కఠోర శ్రమ, మరియు అత్యుత్తమ ఆటతీరు ముందు ఎవరూ నిలబడలేకపోయారు. ఆమె తన విభాగంలో తిరుగులేని శక్తిగా నిలిచి, గోల్డ్ మెడల్ సాధించింది.

**లక్ష్యం... జాతీయ వేదిక!**

ఈ స్వర్ణ విజయం కేవలం ఆరంభం మాత్రమే! రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్న ఫలితంగా, పి. నితిక రాబోయే దేశీయ స్థాయి (జాతీయ స్థాయి) కుస్తీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడానికి అధికారికంగా ఎంపికైంది.

**పాఠశాల అభినందనలు**

నితిక సాధించిన ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, మదర్ థెరిస్సా పాఠశాల యాజమాన్యం మరియు గురువులు ఆమెను ఘనంగా అభినందించారు. పాఠశాల యాజమాన్యం: "నితిక లక్ష్యం ఇప్పుడు దేశం. ఆమె జాతీయ స్థాయిలో




విజయం సాధించి, మన రాష్ట్ర కీర్తిని దశ దిశలా చాటాలని మనసారా కోరుకుంటున్నాం. ఆమెకు మా పూర్తి మద్దతు ఉంటుంది." నితిక తన పోరాట పటిమతో జాతీయ వేదికపై కూడా మెరిసి, మట్టిలో మాణిక్యంగా నిలవాలని మంచిర్యాల జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# అల్లాపూర్ డివిజన్ లో రూ.10 లక్షలతో మంచినీటి పైపులైన్ నిర్మాణం పనులు ప్రారంభం

కూకట్‌పల్లి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)



అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావునగర్‌లో కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, జలమండలి డిజిఎం శివకుమార్, మేనేజర్ విలియం ప్రకాష్ లతో కలిసి సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మంచినీటి పైపులైన్ పనులను కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, "నలభై ఏళ్లుగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాలా నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించారన్నారు. కేసీఆర్ కు మనమందరం రుణపడి ఉన్నామని చెప్పారు. కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో నాలా నిర్మాణ పనులు 90 శాతం వరకు పూర్తి చేయగలిగామని, అలాగే రూ.10 లక్షల వ్యయంతో మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభించడం స్థానికులకు పెద్ద ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలు 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల ఐలయ్య, నాగుల సత్యం, రాజుచారి, సంజీవ, రామ్ రెడ్డి, జ్ఞానేశ్వర్, విజయ్ గౌడ్, వెంకటయ్యయాదవ్, నరసింహ, రాంబాబు, మల్లేష్, మల్లికార్జున్, యశ్వంత్, జమీర్, ముక్తార్, కరుణాకర్, శివ, రఘుపతి, సుభాష్ రెడ్డి, కిష్టయ్య, సత్యనారాయణ యాదవ్, బిక్షపతి, యోగిరాజు, రంజిత్, బాలరాజు, పర్వీన్ సుల్తానా, నజ్మా, దేవి, స్వప్న, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్

హుస్నాబాద్ నవంబర్. తెలంగాణ పత్రిక.24



ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు కీ: శే సన్నీళ్ల వెంకన్న ముదిరాజ్ సంతాప సభ ఈ రోజు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ చొప్పరి శ్రీను, హుస్నాబాద్ సొసైటీ కార్యదర్శి రాగుల శ్రీను ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు పెండ్యాల ఐలయ్య, సీనియర్ నాయకులు కాశబోయిన సహదేవ్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్, అక్కన్నపేట మండల అధ్యక్షులు గంగాధరి రాజయ్య,నాగారం ఉపాధ్యక్షులు పెసరు రాజయ్య, ముదిరాజ్ మహాసభ యువనాయకులు భాషవేణి వెంకటేష్,మీర్జాపూర్ సొసైటీ డైరెక్టర్ భూక్య తిరుపతి, బీజేపీ నాయకులు బొమ్మగాని సతీష్,దళితసంఘాల నాయకులు పొన్నాల వినోద్, రాజయ్య యాదవ్ లు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

- ఇచ్చిన పట్టాలు రద్దు చేయడం దుర్మార్గం.
- సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్...



జయశంకర్,భూపాలపల్లిజిల్లాప్రతినిధి,తెలంగాణ పత్రిక

జర్నలిస్టుల న్యాయమైనసమస్యను పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో జర్నలిస్టులు మూడవరోజు చేస్తున్న దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియచేసిన చేసిన సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్. అయన మాట్లాడుతూ , జర్నలిస్టుల స్థలాలకు ఇచ్చినటువంటి పట్టాలను తిరిగి జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రజలకు వారధిగా ఉంటూ అనేక సమస్యల పైన నిరంతరం కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం ఇచ్చినటువంటి పట్టాలను తిరిగి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నామని కార్యక్రమాలకు ప్రత్యక్షంగా మద్దతు ఉంటుందని మ రపల్లి మల్లేష్ అన్నారు.

# హుజురాబాద్ మండల విద్యాధికారి పై ప్రజావాణిలో ఫిర్యాదు

-డిప్యూటేషన్ పేరిట బోధనేతర పనులు చేస్తున్న గోపాల్ రెడ్డి పై చర్యలకు విన్నపం.
-తక్షణమే ఇరువురిని సస్పెండ్ చేయాలి.
-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్.
-విచారణకు ఆదేశించిన అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్.

హుజురాబాద్ నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్ మండల విద్యాధికారి పై మరియు డిప్యూటేషన్ పేరిట ఎంఈఓ కార్యాలయంలో బోధ నేతర పనులు చేస్తున్న గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత విలువలతో విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల విద్యాధికారి తో కుమ్మక్కై ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట పాఠశాలకు వెళ్లకపోవడం తీవ్ర అధికార దుర్వినియోగమని ముఖ్యంగా గణితం బోధించవలసిన ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధ్యాయులను విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడానికి ప్రోత్సహించవలసిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మండల విద్యాధికారి తన స్వార్థం కొరకు నిరుపేద విద్యార్థులకు విద్యను అందకుండా ఒక రకంగా విద్యా దోపిడిని చేయడం సిగ్గుచేటు అని అన్నారు ఇట్టి విషయమై ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేసి హుజురాబాద్ లో విద్యార్థులకు చేస్తున్న ద్రోహాన్ని వివరించడం జరిగింది అని తెలిపారు. తక్షణమే బేషరతుగా మండల విద్యాధికారిని, డిప్యూటేషన్ పేరిట మండల విద్యాధికారి కార్యాలయంలో టైంపాస్ చేస్తున్న గోపాల్ రెడ్డి ని సస్పెండ్ చేయవలసిందిగా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. స్పందించిన అదరపు కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు తెలియాజేశారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

-జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్
-సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 24(తెలంగాణ పత్రిక)



మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గ గ్రామాల స్వయం సహాయక సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ యన్.గిరిధర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే అమలుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్,సిడిసి చైర్మన్ ముబీన్ కాంగ్రెస్ పార్టీ ఆయా మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి హన్మంతరావు పాటిల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు

# కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

వాంకిడి, నవంబర్ 24 (తెలంగాణ పత్రిక):




వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని పివిఆర్ కన్స్ట్రక్షన్ ప్రతినిధి దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్ మోసాల నుండి రక్షణ పొందేందుకు అవసరమైన జాగ్రత్తలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం, హ్యాకింగ్, ఓటిపి ఫ్రాడ్ వంటి సైబర్ ప్రమాదాల గురించి వివరించారు. అలాగే తెలియని లింకులు, ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్స్ ఎలా మోసం చేస్తున్నాయో ఉదాహరణలతో వివరించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని విద్యార్థులకు స్పష్టం చేశారు. అనుమానాస్పద లింకులు, సందేశాలు వచ్చినప్పుడు వాటి ప్రామాణికతను ముందుగా నిర్ధారించుకోవాలని సూచించారు. సైబర్ భద్రతా నియమాలను పాటించడం విద్యార్థుల భవిష్యత్ రక్షణకు అత్యంత కీలకమని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు తిరుపతి, కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖోబ్రగడె విలాస్, శివాజీ, గణేష్ పాల్గొన్నారు.

# మల్లన్నపేట జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

గొల్లపల్లి నవంబర్ 24 తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలం మల్లనపేటలో గల ప్రసిద్ధ చెందిన పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. నవంబర్ 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ శ్రీ మల్లికార్జున స్వామినిదర్శించుకున్నారు ఆయన వెంట డిఎస్పి, రఘు చందర్, ఎస్సైఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్,సిఐ,నీలం రవి, ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ఆలయ ఫౌండర్ శాంతయ్య కార్యనిర్వహణ ఆధికారి విక్రం, ఆలయ కమిటి సబ్యులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలోని రామాలయం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)



శ్రీ ఝాన్సీభాయ్ రాధాకృష్ణమూర్తి దంపతులు కూకట్ పల్లిలోని శ్రీ రామాలయంలో ఉన్న శ్రీ గోదాదేవి గర్భగుడికీ 30 కిలోల వెండితో ముఖద్వారాన్ని చేయించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా సోమవారం దేవాలయానికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, ఎంతో విశిష్టత కలిగిన దేవాలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కలిగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. 30 కిలోల వెండితో ముఖద్వారాన్ని చేయించిన శ్రీ ఝాన్సీభాయ్ రాధాకృష్ణమూర్తి దంపతులను ఎమ్మెల్యే కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రభృతులు పాల్గొన్నారు.

# యువకులకు రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలి

-శంషోదిన్ పూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రకాష్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ నవంబర్ 24



రానున్న స్థానిక ఎన్నికల్లో యువకులు విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి. ఎదుగుతున్నవో యువతరమా ఒకసారి ఆలోచించు కండ్ల ముందు కదిలాడే మన గ్రామల అభివృద్ధి నేటి కాలంలో యువతతోనే సాధ్యమవుతుంది. అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ప్రకాష్ తన మాటలు తెలంగాణ పత్రిక ద్వారా యువతకు తన సందేశాన్ని తెలియజేయడం జరిగింది

# న్యాయం అడిగితే జైలుకేనా? జన్నారం ఎస్సై బెదిరింపుల కేసులో కలెక్టర్ హామీ!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 24:



మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై బెదిరింపులకు గురైన బాధితుడు దుర్గం లింగేశ్వర్‌కు ఎట్టకేలకు ఊరట లభించింది. తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ న్యాయం కోసం కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన బాధితుడికి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ (ఐఏఎస్) వెంటనే స్పందించారు.

**సీపీకి ఫోన్, తక్షణ విచారణకు ఆదేశం**

ప్రజావాణిలో లింగేశ్వర్ తన ఆవేదన వ్యక్తం చేయగానే, కలెక్టర్ కుమార్ దీపక్ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రామగుండం సీపీకి (కమిషనర్ ఆఫ్ పోలీస్) తక్షణమే ఫోన్ చేసి మాట్లాడారు. ఈ విషయంపై గురువారం ఉదయం విచారణ జరిపి, బాధితుడి ఫిర్యాదు మేరకు తప్పకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా దుర్గం లింగేశ్వర్‌కు హామీ ఇచ్చారు.

**పోలీస్ అధికారిపై తీవ్ర ఆరోపణలు**

జన్నారం ఎస్సై తమను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతానని బెదిరించారని, గతంలో ఇచ్చిన దరఖాస్తును చించి ముఖంపై పడేశారని లింగేశ్వర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ బెదిరింపులతో పోలీస్ స్టేషన్ బెదిరింపుల అడ్డాగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులకు గతంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో బాధితుడు చివరి ప్రయత్నంగా ప్రజావాణిని ఆశ్రయించారు.న్యాయం కోసం పోరాడుతున్న లింగేశ్వర్‌కు కలెక్టర్ కుమార్ దీపక్ తక్షణమే స్పందించడం, స్వయంగా సీపీతో మాట్లాడి విచారణకు హామీ ఇవ్వడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జరగబోయే విచారణ, ఎఫ్ఐఆర్ నమోదుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# స్థానిక ఎన్నికల్లో లబ్దిపొందటడానికే "ఇందిరమ్మ చీరల" పంపిణీ

**– బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ఇప్ప పృథ్వి రెడ్డి**

దేవరుప్పుల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):



స్థానిక సంస్థల ఎన్నికల ముందు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం అనైతిక చర్య అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇప్ప పృథ్వి రెడ్డి అన్నారు. సోమవారం దేవ రుప్పులలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో మహిళలను ప్రలోభపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు కానుకగా చీరలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా గుర్తుకురాకపోగా, కేవలం స్థానిక ఎన్నికల ముందే గుర్తుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళాలోకం దీని వెనక ఉన్న కుట్రను అర్థం చేసుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా కూడా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన తేల్చి చెప్పారు.

# గీతంలో ఉత్సాహంగా ఎన్ సీసీ దినోత్సవం

**-కవాతుతో ఆకట్టుకున్న క్యాడెట్లు**
**-అదనంగా మరో 80 మంది క్యాడెట్ల మంజూరు**






పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 24 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం 77వ ఎన్ సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని దాదాపు 100 మంది క్యాడెట్లతో ఉత్సాహంగా నిర్వహించారు. 1948లో స్థాపించిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ), భారతదేశ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవ, దేశ నిర్మాణాన్ని పెంపొందిస్తున్న విషయం విదితమే. ఈ వేడుకలు క్యాడెట్ల సమావేశం, కవాతుతో ప్రారంభమయ్యాయి. తరువాత గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జెండా ఎగురవేయగా, క్యాడెట్లు ఎన్ సీసీ ప్రతిజ్ఞ చేసి, విధి, జాతీయ విలువల పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నిజామాబాదులోని ఎన్ సీసీ గ్రూపు ప్రధాన కార్యాలయ గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ కపూర్ ఎఫ్ఎప్ఎఫ్ఎస్ పథకం కింద అదనంగా మరో 80 మంది క్యాడెట్లను మంజూరు చేశారని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు వెల్లడించారు. దీని వలన గీతం క్యాడెట్ల సంఖ్య 160కి పెరిగి, దాదాపుగా రెట్టింపు అయిందని, ఇకమీదట పూర్తి కంపెనీగా పనిచేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. సంగారెడ్డిలోని 33 (టి) బెటాలియన్ కింద పనిచేస్తున్న గీతం ఎన్ సీసీ గత ఐదేళ్లుగా శారీరక శిక్షణ శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థిరంగా రాణించిందని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తెలిపారు.

**యువశక్తి –**

వికసిత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా బాధ్యతాయుతమైన, దేశ భక్తి, క్రమశిక్షణతో కూడిన యువతను రూపొందించడంలో ఎన్ సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ సీసీ అండర్ ఆఫీసర్ల సహకారంతో, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సమన్వయం చేశారు. వివిధ కార్యక్రమాలలో రాణించిన అత్యుత్తమ క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. గీతం ఎన్ సీసీలో భాగంగా, క్యాడెట్ల ఐక్యత, గర్వాన్ని ప్రతిబింబింబే గ్రూపు ఫోటో సెషన్ తో కార్యక్రమం ముగిసింది.

# ఇక మీదట.. మీ సేవ.. మీ.. మొబైల్లోనే !

**-వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్ల జారీ ప్రారంభం**
**-వాట్సాప్ నంబర్ – 8096958096**

లక్షెట్టిపేట,నవంబర్ 24,తెలంగాణ పత్రిక,ప్రత్యేక కథనం :

తెలంగాణ ప్రభుత్వము ప్రజలకు పెద్ద శుభవార్తను అందించింది. ఇకపై కులం, ఆదాయం, నివాసం వంటి ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీసేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా నేరుగా ఫోన్లోని వాట్సాప్ ద్వారానే పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ నూతన డిజిటల్ సేవలను ఇటీవల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు మరింత పారదర్శక, వేగవంతమైన, సులభమైన సేవలు అందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ వ్యవస్థలో 8096958096 వాట్సాప్ నంబర్ కు సందేశం పంపితే, సర్టిఫికెట్ల దరఖాస్తు, స్టేటస్ చెక్, ఆమోదం లేదా నిరాకరణ సమాచారం, చివరికి సర్టిఫికెట్ డౌన్లోడ్ వరకు అన్నీ వాట్సాప్ లోనే పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుంది. దరఖాస్తుదారులు ఇకపై




పదేపదే మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంట్లోనే, పనుల మధ్యలోనే అవసరమైన పత్రాలను పొందగలరు. ప్రజల సమయం, ప్రయాణ ఖర్చు ఆదా కావడం, దరఖాస్తు ప్రక్రియలో అవాంఛిత ఆలస్యం తగ్గడం ఈ సేవల ప్రధాన ప్రయోజనాలు. తెలంగాణ డిజిటల్ గవర్నెన్స్ దిశగా ఇది మరో ముందడుగుగా నిలుస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. మెటా, మీసేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మీసేవ సర్వీసెస్ ఆన్ వాట్సప్ ను అందుబాటులోకి తెచ్చింది. మీసేవ ద్వారా అందించే 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580 కి పైగా పౌర సేవలను తాజాగా వాట్సప్






ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ఈ సేవలు ఆంగ్లంలో అందుబాటులో ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకూ సేవలకు విస్తరించనున్నారు.

# బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం..**
**-రాజగోపురం పుట్టింగ్ పనుల ప్రారంభోత్సవం**
**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 24 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. 12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న రాజగోపురం పుట్టింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వేలాది మంది దర్శించుకునే బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు, దాతల



సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రాజగోపురాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పాలక మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, షేక్ హుస్సేన్, సీనియర్ నాగేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు



# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 24 తెలంగాణ పత్రిక.



శంషాబాద్ మున్సిపాలిటీలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు

టీ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎండిఓ మున్ని ,ఏపీఎం కొండయ్య, డ్వాక్రా మహిళా గ్రూపు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. గ్రామాల వారిగా డ్వాక్రా గ్రూపు మహిళలకు చీరల పంపిణీ చేసారు. కార్యక్రమంలో కే చంద్ర రెడ్డి, మోహన్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్, దండు ఇస్తారి, రమేష్ యాదవ్, యాదగిరి రెడ్డి, రవీందర్ నాయక్, కోటేశ్వర్ గౌడ్, ఫక్రుద్దీన్ , బొద్దం శ్రీశైలం, మురళీ గౌడ్, జుర్కి రమేష్,కృష్ణ,దిద్యాల అశోక్ ఆంజనేయులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠాని పట్టుకున్న నార్సింగి పోలీసులు

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక.

నకిలీ విద్య సర్టిఫికెట్లను తయారు చేసి విక్రయిస్తున్న ముఠాను నార్సింగి పోలీసులు ఆదివారం నాడు మణికొండ చింతచెట్టు ప్రాంతంలో పహారా ఏర్పాటు చేసి పట్టుకున్నారు. ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ బెంగళూరు సిటి యూనివర్సిటీ పేర్లతో ఉన్న నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు మెమోలు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు బోనఫైడ్ సర్టిఫికెట్లు నకిలీ రికార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసిన వ్యక్తి మిర్జా అక్తర్ అలీ బైగ్ గా గుర్తించారు. నకిలీ సర్టిఫికెట్లను కొనుగోలు చేసేందుకు వచ్చిన వడ్డేపల్లి వెంకట్ సాయి, విష్టాల రోహిత్ కుమార్, సతూరి ప్రవీణ్ కాగా వీరికి మధ్యవర్తిగా అహ్మద్ ఆజాద్ వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి నకిలీ సర్టిఫికెట్లతో పాటు మొబైల్ ఫోన్లను వారి వద్ద దొరికిన డబ్బులను పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను మర్యాదా పూర్వకంగా కలిసిన 'నవ యువ డ్రైవర్ అసోసియేషన్'



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 24, తెలంగాణ పత్రిక

నూతనంగా ఎన్నికైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను నవ యువ తెలంగాణ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకత్వం, నియోజకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు బి. ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గేష్, రాష్ట్ర కోశాధికారి దిలీప్ కుమార్, జిల్లాల కమిటీ చైర్మన్ రవి , జూబ్లీహిల్స్ నియోజకవర్గ అధ్యక్షుడు నాని మోహన్, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఖైరతాబాద్, ఎర్రమంజిల్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల నుండి నాయకులు కూడా కార్యక్రమానికి విచ్చేశారు.సభ్యులందరూ ఏకాగ్రతతో పాల్గొనడం వలన సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా డ్రైవర్ల సంక్షేమం, ముఖ్యంగా డ్రైవర్లకు ఇన్సూరెన్స్ అవసరాన్ని చిన్న శ్రీశైలం యాదవ్ వివరించారు. ఐడి కార్డు కలిగిన డ్రైవర్లకు ఇన్సూరెన్స్ సదుపాయం అందజేస్తామని ప్రకటించారు. అందుకు ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా ఐడి కార్డు తీసుకోవాల్సిన అవసరాన్ని అసోసియేషన్ నాయకులు వెల్లడించారు. సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు బి. ఉపేందర్ ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పన

-మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
-ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన
-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
-18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీ

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక )







రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,** మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు.గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామన్నారు.2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామనిపేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సారే అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామనియువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలన్నారు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,**
గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామన్నారుమహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు. సహజ మరణం పొందిన 79 మహిళల యొక్క 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, ప్రమాదవశాత్తు 10 మంది మహిళలు మరణిస్తే 10 లక్షల రూపాయల చోప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రేట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు.

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,**
ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ చిన్న, కుటీర పరిశ్రమల స్థాపనలో మహిళలు ముందు ఉండేలా చూస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అద్దెకు ఆర్టిసి బస్సులు , పెట్రోల్ బంక్ ఏర్పాటు , సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్,ఎంపిడిఓ,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలంటూ కలెక్టర్ కు వినతి పత్రం

-ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మంద లింగం






యాచారం నవంబర్ 24(తెలంగాణ పత్రిక):

-యాచారం మండలం,మాల్ గ్రామపంచాయతీ నల్లవెల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 640,567,531 ప్రభుత్వ భూములలో జరిగిన కబ్జా విషయమై తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు.మాల్ గ్రామపంచాయతీ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 640 కబ్జాకు గురి కావడంతో గతంలో మాల్ గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్మించడంతో,పక్కనే ఆనుకొని ఉన్న ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు తమ స్వార్థం కోసం అధికారులతో చేతులు కలిపి మరల సర్వే చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం జరిగింది అని,ఇట్టి విషయం మీద గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 8 సార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.కానీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.అలాగే సర్వేనెంబర్ 567,531లలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సర్వే నెంబర్ వేయకుండా గ్రామపంచాయతీ నుండి అక్రమంగా ఇంటి నెంబర్లను సృష్టించి డాక్యుమెంట్లను తయారుచేసి రిజిస్ట్రేషన్ చేసుకుని దర్జాగా అమ్మకాలు,కొనుగోలు జరుపుతున్నారన్నారు.ఈ విషయంపై గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు.ఈ అక్రమ భూ కబ్జాపై వెంటనే అధికారులు స్పందించాలని ఇందులో ఎవరి పాత్ర ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడే వరకు మా ఉద్యమం కొనసాగుతుందని లింగం అన్నారు.కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని ఉంటే పట్టించుకోని స్థానిక నేతలు,అధికారులను చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు.మూడు రోజుల్లో అధికారులు భూమిని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మంద లింగం ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డి.వేణు

-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.





పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వచ్చే ఎన్నికల నాటికి రాష్టంలో ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతా

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 24





నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి కలిసి 62 డివిజన్ సోమిడిలో సుమారు 1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ వాతారణంలో ఉన్న కాజీపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రధాన సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సయ్యద్ విజయశ్రీ రాజాలి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక సామాజిక భద్రత పథకాల పై అవగాహన సదస్సుల పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ డి వేణు

-ఈ-శ్రమ్ పోర్టల్ లో నిర్మాణ కార్మికులు తమ పేరు నమోదు చేసుకోవాలి.
-నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు కార్మిక సంక్షేమం పై అవగాహన సదస్సుల నిర్వహణ



పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక )

ఈ- శ్రమ్ పోర్టల్ లో నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే వివిధ సామాజిక భద్రత పథకాలు పొందాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు కార్మిక సామాజిక భద్రత పథకాల పై అవగాహన సదస్సుల పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ తెలంగాణ కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ లలో నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్మాణ కార్మికుల కొరకు అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల పై, ప్రమాద మరణ ఉపశమనం, సహజ మరణ ఉపశమనం, వైకల్య సహాయ పథకం, గ్రూప్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ 10 రోజుల అవగాహన సదస్సులో భవన, ఇతర నిర్మాణ కార్మికులు, యజమానులు, కార్మిక సంఘ యూనియన్లకు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం , కార్మిక సంక్షేమ బోర్డులో వారి సభ్యత్వ నమోదు పునరుద్ధరణ, ఫిర్యాదుల స్వీకరణను చేపట్టడం, ప్రతి రెవెన్యూ డివిజన్లలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భవన ఇతర నిర్మాణ కార్మికులందరూ ఈ శ్రమ్ పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకొని సామాజిక భద్రతా పథకాలు పొందాలని, భవన ఇతర నిర్మాణ కార్మికుల సేవల కోసం త్వరలో మొబైల్ అప్లికేషన్ ను ప్రారంభించడం జరుగుతుంది. భవన , ఇతర నిర్మాణ కార్మికులందరూ ఈ అవగాహన సదస్సు కొరకై మీ సమీప సహాయ కార్మిక అధికారులు పెద్దపల్లి - 9492555258, మంథని- 9492555248, గోదావరిఖని- 9492555284 గార్లను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, గోదావరిఖని , మంథని సహాయ కార్మిక అధికారులు, జిల్లా లోని పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : శేరి సతీష్ రెడ్డి



కూకట్‌పల్లి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)

బాలాజీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లో దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అడుగు పడింది. కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావుతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో సుమారు 280 మీటర్ల మేర ఈ పైపులైను పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ప్రజాధనం వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనుల కారణంగా స్థానికులకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు కొత్త లైన్ వేస్తుండటంతో ఊరట లభిస్తుందని బాలాజీ ఎన్‌క్లేవ్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వైష్ణవి, వాటర్ వర్క్స్ సిబ్బంది, బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ





-కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం లక్ష్యం ఒక్కటే నాడు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పనులు నిర్వహించినటువంటి ఇందిరాగాంధీ ఒక భారతదేశ ఉక్కు మహిళగా సాక్షాత్తు పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు ఆనాడు స్వర్గీయ వాజిపెయి ద్వారా దుర్గామాతగా పేరు గడిచినటువంటి ఇందిరా గాంధీ ఏ విధంగా మైనటువంటి ధైర్యసహాల సాహసాలతోటి అదేవిధంగా ధైర్యవనితగా ఏదైతే పేరు గడిచారో దేశంలోని రాష్ట్రం నుండి ప్రతి మహిళ ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకొని వారు కూడా వారు స్వయం సహాయక సంఘాలు గాని ఏదైనా వృత్తిని కూడా వారు ధైర్యవంతంగా ముందుకు వెళ్లాలని తెలిపారు మా ప్రభుత్వం ప్రతి ఒక్క హామీని తూచా తప్పకుండా అమలు చేస్తుంది ఇంతకు ముందు చెప్పినట్టుగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యంగా మహిళా సోదరీమణులందరికీ కూడా ఉచిత బస్ ప్రయాణం అయితేనేమి అదే విధంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా అయితే మీ ప్రతి ఒక్క పేదవాడు సన్నబియ్యం తినాలని ఆలోచన కొద్ది సన్నబియ్యం కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా వడ్డీ లేని రుణాలు అందించడం జరిగింది గతంలో వాళ్లకు చెల్లించవలసిన వడ్డీలు కూడా ఇవ్వడం జరిగింది మహిళా సంఘాల వారిని కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర మహిళలు అందరు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నామని మహిళ సమైక్య సంఘం అధ్యక్షులు చాలా చక్కగా పనిచేస్తూ ప్రతి మహిళలకు చీరలు అందించే విధంగా ముందుకు వెళు తున్నందుకు మా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా శనిగరపు శంకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి రాజశేఖర్ నాయకులు బంగ్ల రాజుగౌడ్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య ఎగదండి మహేష్ ప్రవీణ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి తోపాటు మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పటాన్చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

-అతి త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు..

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 24 తెలంగాణ పత్రిక






పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఐడియా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తయ్యాయని.. అతి త్వరలో ఆస్పత్రికి సంబంధించిన పూర్తి స్థాయి సామాగ్రి రాబోతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ఆస్పత్రి వైద్యులు, TGMSIDC విభాగం అధికారులతో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..187 కోట్ల రూపాయలతో ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి సివిల్ వర్క్ పూర్తి కావడం జరిగిందని.. ఆపరేషన్ థియేటర్, స్కానింగ్ మెషిన్లు, ఇతర పరికరాల కోసం 23 కోట్ల 56 లక్షల రూపాయల నిధులు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నూతన ఆసుపత్రి అందుబాటులోకి రావడం ద్వారా పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు పైసా ఖర్చు లేకుండా అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TSMSIDC) ఆధ్వర్యంలో నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీంతోపాటు ప్రధానంగా పారిశ్రామికవాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ షరీఫ్, ఈఈ రవీందర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆసుపత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం గోడలు బద్దలు కొట్టి...
# “తెలుగు ఆత్మవిశ్వాసం” నిరూపించిన డా. రాజేష్!

-ఆదిలాబాద్ రిమ్స్‌లో నాలుగో మెట్టు ఎక్కిన పొనకల్ బిడ్డకు కాంగ్రెస్ నాయకుల అభినందన సన్మానం!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 24 :జన్నారం, (పొనకల్):



ప్రతిభకు పేదరికం తాళం వేయలేదని, పట్టుదలే నిజమైన పెట్టుబడి అని నిరూపించాడు ఈర్నాల రాజేష్. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన పేద రైతు దంపతులు, ఈర్నాల గంగన్న-భాగ్యలక్ష్మిల ముద్దుల కుమారుడైన డా. రాజేష్, ఆదిలాబాద్ రిమ్స్‌లో ఎంబీబీఎస్ నాలుగవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన చూపిన అద్భుత ప్రయాణాన్ని కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.

**టాలెంట్ ఎవరి సొత్తూ కాదని నిరూపించాడు:**

గ్రామీణ పేదరికంలో పుట్టినా, రాజేష్ విద్యపై చూపిన నిబద్ధత, లక్ష్యాన్ని ఛేదించాలనే అతడి ఆత్మవిశ్వాసం అనేక మంది విద్యార్థులకు ప్రేరణనిస్తోంది. “చదువుకు ఏ పేదరికం అడ్డు కాదు” అన్న సూత్రాన్ని తన విజయంతో గట్టిగా నిరూపించాడు ఈ విద్యాకుసుమం.

**కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ ఆశీర్వాదం:**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గాజుల సత్తన్న - సుగుణ, దుర్గం అమృత్ రావు, గోనెగట్టయ్య, పులిశెట్టి రాజిరెడ్డి, నాగేష్ సహా పలువురు రాజేష్‌ను సన్మానించి ఆశీస్సులు అందించారు.

**నాయకులు ఏమన్నారంటే...**

”రాజేష్ కేవలం ఒక పేద కుటుంబం నుంచి వచ్చి డాక్టరు కావడం మాత్రమే కాదు, లక్షలాది మంది నిరుపేద విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఎలా ఉండాలో నేర్పిన స్ఫూర్తి. తెలుగు నేలపై ప్రతిభకు, పట్టుదలకు కొదవే లేదని అతడు నిరూపించాడు. భవిష్యత్తులో రాజేష్ ఎండీ డాక్టర్‌గా ఎదిగి, సమాజంలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ, గ్రామానికి మరింత పేరు తేవాలని సర్వదేవతలను ప్రార్థిస్తున్నాం.”రాజేష్ మున్ముందు వైద్యరంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, పేద ప్రజలకు వైద్యం అందించాలని ఆకాంక్షిస్తూ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# దళారీల బారిన పడకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నవంబర్ 24



పాల్వంచ మండల కేంద్రంలోని,పేట చెరువు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొత్వాల రైతులు దళారీల బారిన పడకుండా సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శివారు గ్రామమైన,పేటచెరువు, గ్రామంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని,కొత్వాలప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి క్వింటాకు,ఏ గ్రేడు 2389రి రూ// సాధారణ ధాన్యం 2369 రూ// మద్దతు ధర ఇస్తున్న దన్నారు తెలంగాణ ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు 500 రూ// బోనస్ ఇస్తున్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు కనగాల నారాయణరావు,జరబన సీతారాం బాబు,సీఈవో ప్రసాద్, రైతులు కొండం వెంకన్న,లోగాని రామారావు,వజీర్,వాడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్లాస్ పూర్ గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్

**-మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం.**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక )

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,** వయట్రిస్ సౌజన్యంతో 850 కుట్టు మిషన్లతో మంథని ప్రాంతంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామనికుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని,



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించు కుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన



సూచించారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు 12 లక్షలతో స్కానింగ్ మిషన్, ఒక లక్షల 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, లక్ష రూపాయలతో ఏర్పాటుచేసిన ఔట్ పేషెంట్ రూమ్, 5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్, లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్, 12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, సీసీ కెమెరాలు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లు తక్షణమే అమలు చేయాలనే ప్రకటనను విరమించుకోవాలి

**- ఐఎఫ్టియు కొత్తగూడెం ఏరియా కార్యదర్శి,,ఎన్,సంజీవ్**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక )

నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే అమలు చేయాలనే ప్రకటనను విరమించుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం లో ఎక్చేంజ్ ఆఫీస్ రోడ్డుపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి ఎన్ సంజీవ్ లు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లు కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను 44 లేబర్ చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించింది. నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రాలలో అమలు కానివ్వకుండా అనేక ఉద్యమాలు నిర్వహించింది. ఈ నాలుగు లేబర్ కోడుల వలన 12 గంటల పని విధానం అమలులోకి వస్తుందని కార్మికుల సెలవులు తీసివేయబడతాయని, యూనియన్ పెట్టుకునే అర్హతను కోల్పోతారని కార్మికులకు నష్టం చేసే ఈ చట్టాలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానంగా కార్మికుల శ్రమ దోపిడిని దోచుకోవడం కోసం ఉపయోగపడే ఈ కార్మిక చట్టాలు కార్పొరేట్ శక్తులకు కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే ఈ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని పిలుపునిస్తున్నాం.ఇప్పుడు బీహార్ లో గెలిచామని అహంకార దోరణితో నాలుగు లేబర్ కోడ్ లను పకడ్బందీగా అమలు చేయాలని ప్రకటనను రిలీజ్ చేసి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆంక్షలు పెట్టడాన్ని ఐఎఫ్టియు తీవ్రంగా ఖండిస్తూ ఉంది 44 లేబర్ చట్టాలు ఏవైతే ఉన్నాయో అవి ఎన్నో పోరాటాలతో సాధించుకున్నామని కార్మికుల సంక్షేమం కోసం



ఉపయోగపడేవని నరేంద్ర మోడీ ప్రభుత్వం నేడు హక్కులను కాలు రాస్తూ తిరిగి కార్మికులను బానిస వర్గంలోకి శ్రమదోపిడిలోకి నెట్టి వేస్తుందని కార్మికుల్ని తగ్గించి శ్రమ దోపిడీ చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టే ఈ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రామకృష్ణ నరసింహ కృష్ణ భగవాన్ జవహర్ లాల్ యాకన్న నాగమణి కరుణ లక్ష్మి గంగ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ వేధింపులు భరించలేక చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,23 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్లో మైక్రో ఫైనాన్స్ వేధింపులు భరించలేక చెరువులో దూకి మహిళ ఆత్మహత్యకు పాల్పడింది.బాధితురాలి భర్త ఎన్నెల్లి కృష్ణ తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.ఇంటి నిర్మాణం కోసం మూడు ప్రైవేటు మైక్రొ ఫైనాన్స్ బ్యాంకుల్లో లోన్ తీసుకున్నామని అప్పు తీర్చకపోవడంతో ఇంటికి వచ్చిన ఏజెంట్లు ఇష్టానుసారంగా మాట్లాడడంతో మనస్తాపం చెందిన తన భార్య వరలక్ష్మీ (35) చెరువులో దూకి ఆత్మహత్యకి పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.మేడ్చల్ లోని ఫైవ్ స్టార్ అనే మైక్రో ఫైనాన్స్ నుంచి రూ. 4 లక్షలు,తూప్రాన్ లోని మరో మైక్రో ఫైనాన్స్ క్రిష్ బ్యాంక్ నుంచి రూ.70 వేల అప్పు తీసుకున్న వరలక్ష్మి క్రిష్ బ్యాంకులో 20 వేల రూపాయలు బకాయి ఉండటంతో ఆదివారం తమ ఇంటికి వచ్చిన సంబంధిత బ్యాంకు ఏజెంట్లు వేధించినట్లు





బాధితురాలి భర్త తెలిపారు.ఫైవ్ స్టార్ మైక్రో ఫైనాన్స్ లో 4 లక్షల అప్పుకు గాను రూ.8 లక్షలు కట్టినా ఇంకా బకాయి ఉందని వేధించారని తెలిపారు.ఏజెంట్లు ఆదివారం ఉదయం ఇంటికి వచ్చి వరలక్ష్మిని వేధించడం తోనే మనస్తాపంతో చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమంగా మైక్రో ఫైనాన్స్ లు నిర్వహిస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాయని వెంటనే అట్టి బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.తూప్రాన్ పోలీసులు చెరువు నుండి వరలక్ష్మి మృతదేహాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 24:(తెలంగాణ పత్రిక):-

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నవంబర్ 19ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ చీరల పంపిని కార్యక్రమంను ప్రారంభించడం జరిగినది. అందులో భాగంగా ఈ రోజు మన గ్రామంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశానుసారం ఇందిర మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపనింగ్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్ పాల్గొనీ వారి చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారము అన్ని సంక్షేమ పథకాలు త్వరలోనే అమరుపరిచేందుకు రేవంత్ రెడ్డి సర్కారం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరు బసవయ్య గౌడ్, ఎంపీటీసీ రాగిరెడ్డి జగ్గారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల రాములు, రాగిరెడ్డి మోహన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల రాములు. చిలకల మురళి యాదవ్, కాకునూరి రమణాకర్ తాళ్ల జనార్ధన్, కస్తూరి భాస్కర్, కాకునూరి విజయ్ గౌడ్, చిలకల శ్రీను, కాకునూరు



శ్రీను, చిలకల గంగు యాదవ్, గ్రామ కార్యదర్శి రమణ, సమ భావన సంఘాల అధికారులు లీడర్లు గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయలం లో మన గ్రామ మహిళా సోదరిమణులకు పంపిణి చేయడం జరిగినది.

# అప్పలనరసింహపురంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**-ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయవంతం**

(తెలంగాణ పత్రిక నవంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



అప్పలనరసింహపురం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం శ్రద్ధగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు "ఇందిరమ్మ చీరలను" కాంగ్రెస్ నాయకులు ఘనంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎనికే జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మన్నే నగేశ్, చిన్నపంగు ఉపేందర్, కృష్ణ చారి, పుసులూరి రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ ఇబ్రాహీం పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు.డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు పేర్కొన్నారు.

# జీవో నెంబర్ 46 ను రద్దుచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించాలి

**-ఎం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:-నవంబర్24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐ (యు) పార్టీ మండల కమిటీ సమావేశంలో, ఎంసిపిఐ (యు) పార్టీ మహబూబాద్ జిల్లా సహా కార్యదర్శి నూకల ఉపేందర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మధ్య జీవో నెంబర్ 46 జారీ చేసి, స్థానిక ఎన్నికలకు ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నది. ఈ జీవో వలన బీసీలకు చాలా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే, స్థానిక ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి అది అమలు చేయకముందే, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బిసి ల న్యాయమైన డిమాండ్ ను అమలు పరచకుండా, 46 జీవో తీసుకువచ్చి బీసీ సమాజాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఈ జీవో ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో 486 సర్పంచ్ స్థానాలు ఉంటే, అందులో 26% ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 115 సీట్లు బీసీలకు ఇవ్వాలి కానీ కేవలం 19 మాత్రమే కేటాయించారు. అవి కూడా బీసీలు తక్కువ ఉన్న గ్రామాలను ఎంపీక చేశారన్నారు. గూడూరు మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో ఒక్కటి కూడా బీసీలకు, ఎస్సీలకు కేటాయించలేదు. 10 జీపీలు జనరల్ కు కేటాయించారు. అందులో ఒకటి రెండు గ్రామాలలో బీసీలు లేని గ్రామాలను ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గ్రామస్థాయిలలో బీసీలను రాజకీయంగా అనగతొక్కడానికి చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 46ను రద్దు చేసి, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలుపుదల చేయాలని నూకల ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బంధాల వీరస్వామి, నాయకులు కటకం బుచ్చి రామయ్య, గుండగాని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వాసి కి అరుదైన గౌరవం

**-జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత పుట్ల నాగేశ్వరరావుకు ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ**



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 24:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ వాసికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. సోమవారం మిర్యాలగూడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ స్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందిన పుట్ల నాగేశ్వర్ రావును శాలువా, పూలదండ, మెమోంటోలతో సన్మానించరు అనంతరం వారు మాట్లాడుతూ. జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు లభించినట్లు అయిందని చెప్పారు. నాగేశ్వర్ రావు కు అవార్డు రావడంతో మరింత భాధ్యత పెరిందని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంగా పనిచేసి ఇంకనూ అవార్డులు పొందాలని కోరారు. కార్యక్రమంలో బిసి జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, వెంకన్న నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బిసి సంఘం నాయకులు సిరిసాల శ్రీనివాస్, మొకుదెబ్బ సూర్యాపేట జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రవీందర్ గౌడ్, తదతరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఏజెన్సీలో ఎస్సీల రిజర్వేషన్స్ లో అన్యాయం జరుగుతుంది.

లక్షెట్టిపేట, నవంబర్ 24, తెలంగాణ పత్రిక:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ఏరియాల్లోని ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ లో ఎస్సీలకు అన్యాయం చేస్తున్నాయని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రాయమల్లు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 2011 జనాభా లెక్కల ప్రకారం ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలకు వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ కేటాయించడం అనేది 2018 వరకు జరిగిందన్నారు కానీ 2018 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలో ఎస్సీ వార్డ్ సభ్యుల ఎన్నికకు రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలను మినహాయించి మిగతా అన్ని వర్గాల వారికి 2018 నుంచి నేటి ఎన్నికల వరకు నూతన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కల్పిస్తున్నాయని వివరించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలు జన్మించడమే తప్పా? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీ వార్డ్స్ రిజర్వేషన్స్ తొలగించడం వలన ఉప సర్పంచ్ పదవి తమ వర్గాలకు అందకుండా పోతుందన్నారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ మాట్లాడుతూ జనాభాలో రెండున్నర శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ ఇచ్చి బీసీ,ఇతర బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నటువంటి ఎస్సీ పాలకులు ఈ వచ్చే ఎన్నికల్లో ఎస్సీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక మండల ప్రెసిడెంట్ చొప్పదండి రమేష్,మండల నాయకులు తోటపల్లి మహేందర్, లింగంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో బీసీలు కేవలం ఓటుబ్యాంకు మాత్రమేనా?

-కనీసం సర్పంచ్ లు, వార్డుమెంబర్లుగా ఉండకూడదా?

-బీసీజేఏసీ కన్వీనర్ కట్ల విష్ణు

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:-నవంబర్24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర బీసీజేఏసీ పిలుపు మేరకు, గూడూరు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో, గూడూరు మండల బీసీ నాయకులు మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి, జిల్లా జేఏసీ నాయకుల తో కలిసి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ వత్సల్ టోప్పో ని కలిసి, ప్రభుత్వం విడుదలచేసిన స్థానికసంస్థల రిజర్వేషన్ జిఓనెం:46 బీసీల గొంతు తడిగుడ్డతో కోసిందని, ఆ జిఓ వల్ల గూడూరు మండలంలో ఒక్కటంటే ఒక్క గ్రామపంచాయితీ కూడా బీసీలకు కేటాయించలేదని, కనీసం గ్రామాలలో వార్డుమెంబర్ కూడా బీసీలకు రాలేదని, ఈ జిఓనెం: 46 బీసీల నాయకత్వం పట్ల గుదిబండగ, ఉరితాడుగా మారిందని, జనాభా దామాషా ప్రకారం బీసీలకు కనీసం 5 గ్రామ పంచాయతీలయినా రిజర్వు కావాలి కానీ, కనీసం ఇక్కడ వార్డుమెంబెర్ కే దిక్కులేని పరిస్థితి ఉందని, బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేయాలని, స్థానికల సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ని కోరారు. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఇట్టి విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు... అనంతరం బీసీజేఏసీ కన్వీనర్ కట్ల విష్ణు మాట్లాడుతూ.. ప్రభుత్వం జిఓనెం: 46 వల్ల మండలంలో బీసీల ఉనికి పూర్తిగా కనుమరుగు అవుతుందని, రిజర్వేషన్ చేసిన విధానం జనాభా దామాషాకు విరుద్ధంగా ఉందని, ప్రభుత్వం జిఓ రద్దు చేసి, అఖిలపక్షం ఏర్పాటు చేసి, రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల ముందు ప్రధానిని కలిసి, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చేవిధంగా ఒత్తిడిచేసి, తర్వాత ఎన్నికలకు వెళ్లి బీసీల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, లేదంటే తెలంగాణ తరహా ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వేముల వెంకన్న, ముంజాల రాజేందర్, గండి వీరేందర్, సట్ల ప్రభాకర్, మండల జేఏసీ నాయకులు నూకల సురేందర్, నూకల ఉపేందర్, నామని సదానందం, ఆవుల అశోక్, ముంజాల యాకయ్య, వాడిక వెంకన్న, పోతరాజు రవి, వంగపండ్ల మల్లేష్, మండల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొంతుపల్లిలో మూలమలుపు వద్ద ప్రమాదకరంగా మారిన బావి

వీణవంక ప్రతినిధి, నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే మూల మలుపు వద్ద వ్యవసాయ బావివాహనదారులకు,ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. ఘన్ముక్ల గ్రామం నుండి బొంతుపల్లి గ్రామానికి వెళ్లే ప్రారంభంలోనే మూలమలుపు ప్రమాదంగా మారిందని, అదికాక మూల మలుపును అనుకొని పెద్ద వ్యవసాయ బావి అతి భయంకరంగా ఉండడం, ప్రమాదాలకు తావిస్తుందని, ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని, మూలమలుపు వద్ద, వ్యవసాయ బావి వద్ద గోడను నిర్మించి, ప్రమాదాలను నివారించాలని, రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులకు తెలిసే విధంగా మూలమలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని,ఆర్ అండ్ బి అధికారులను, జిల్లా అధికారులను, మండల అధికారులను, వాహనదారులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# అంగన్వాడి నూతన భవనాలు ప్రారంభోత్సవం

-ఎమ్మెల్యే పోచారం కృషితో సిడిపిఓ పద్మావతి...

పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 24.

పోతంగల్ మండలంలోని హంగర్గ గుట్ట (బిసి కాలనీ) హంగార్గ గ్రామాలలో అంగన్వాడి నూతన భవనాలను బోధన్ సి డి పి ఓ పద్మావతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోనే అత్యధికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రా భవనాలు బోధన్ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. బాన్స్ వాడ నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో నూతన అంగన్వాడీ భవనాలను నిర్మాణం చేపట్టుకోవడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రంలో చదివే పిల్లలకు ప్రభుత్వం తరుపున పౌష్టిక ఆహారం



అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చదివె పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు భయపడకుండా



వెళ్తారన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చందర్ సిడిపిఓ పద్మ సూపర్వైజర్ కొమరవ్వ, టీచర్ లు శారదా స్వరూప జయ విజయలక్ష్మి కళావతి రాణి జయమణి మాజీ సర్పంచ్ ఉదయ్ భాస్కర్ మాజీ ఏ ఎంసి చైర్మన్ నీరడి గంగాధర్ శుభాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పైడిగుమ్మల్లో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 24(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గంలోని పైడి గుమ్మల్ లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమమును ఐకెపి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అతిథుల మధ్య ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ పరిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని స్వయం సహాయక సభ్యులకు ఇందిరా మహిళ శక్తి ద్వారా చేనేత చీరలను పంపిణీ చేయడం చాలా గొప్పం విషయం మరియు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు వ్యాఖ్యానించారు, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం స్వయం సహాయక సభ్యుల రుణాలు మాఫీ చేయడం, వడ్డీ లేని రుణాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ జ్ఞనరత్నం,మాజీ సర్పంచ్ జయసింహారెడ్డి,మాజీ ఉప-సర్పంచ్ మల్లన్న పాటిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యేసయ్య ,లక్ష్మయ్య, దశరథ్, బీరయ్య, లక్ష్మయ్య ,బాలయ్య, కనకరాజు, ప్రభాకర్ వినయ్ కుమార్, సంగమేష్ పాషా యువజన కాంగ్రెస్ నాయకులు కొత్తూరు బాలరాజ్, అశోక్ మధు సుమన్ , ప్రేమ్ సంపత్, సంతోష్ రాథోడ్ శ్రీనివాస్ ఐ కె.పి అధికారులు, సి సి సుధాకర్ వివో ఏ నర్సింములు పాపమ్మ, స్వయం సహాయక సభ్యులు పాల్గొనడం జరిగింది

## విద్యార్థులకు యూనిఫార్మ్స్ సామాగ్రి పంపిణీ

దేవరుప్పుల, నవంబర్ 24 (తెలంగాణ పత్రిక):



మండలంలోని గొల్లపల్లి (ఎంపీ యుపిఎస్) పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ యూనిఫార్మ్స్, సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు టీషర్ట్స్, పాయింట్ ( యూనిఫామ్), పరీక్ష పాడ్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సహాయాన్ని జాకీర్ అందిస్తూ వెన్ను దన్నుగా నిలవడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి చేయూతనిచ్చిన జాకీర్ కు కృతజ్ఞతలు తెలిపారు. దాత మహమ్మద్ జాకీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోటీగా నిలుస్తూ అన్నిట్లో ముందుంటున్నారన్నారు. భవిష్యత్తులో ఇంకా ఏదైనా అవసరమైనా కూడా తాను సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదువుకొని మంచి ర్యాంకులు సాధించాలన్నారు. పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాజా నసీరుద్దీన్ , కృష్ణ, గ్రామస్తులు తీగల సత్యనారాయణ, వెంకన్న, కృష్ణ, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపేట జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 24

గొల్లపల్లి మండలం లోని మల్లన్నపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లన్న జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. నవంబర్ 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని,ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో,వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, ఎస్పి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్,సి.ఐ రవి, ఎస్.ఐ సాగర్ రెడ్డి ఉన్నారు.



## మూన్ లైట్ కేఫ్ అండ్ బాక్స్ క్రికెట్ ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట, నవంబర్ 24,(తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మూన్ లైట్ అండ్ బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసిన టి. కార్తీక్ అండ్ మేనేజ్మెంట్ వారికి పులిమామిడి రాజు మొదటగా హార్దికశుభాకాంక్షలు తెలియ జేశారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఎవ్వరి మీద ఆధార పడకుండా స్వయం ఉపాధి శక్తితో పై స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. నేటి కాలంలో చదువుకున్న వారి సంఖ్య రోజు రోజుకు ఎక్కువ అవుతుందని, అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు కాంపిటీషన్లో భాగంగా తగ్గుతున్నాయని అందుకోసమే నేటి యువత ఉద్యోగాలపై ఆధారపడకుండా ఏదో ఒక స్వయం ఉపాధిని కల్పించుకొని తమ తెలివితేటలతో ముందుకు కొనసాగాలని సూచించారు. నేటి కాలంలో ప్రతిఒక్కరికి డబ్బుతో పాటు ఆయురారోగ్యాలు అవసరమని అందుకోసం శారీరక ఫిట్నెస్ అవసరమని, ఈ నెట్ క్రికెట్ అనేది చాలా వరకు ఉపయోగ పడుతుందన్నారు. కావున ప్రతి ఒక్క యువకుడు ఈ మూన్ లైట్ బాక్స్ క్రికెట్కు విచ్చేసి తమ యొక్క శారీరక దృఢత్వాన్ని, మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు అన్నారు. ఇంత చక్కటి అవకాశాన్ని సదాశివపేట ప్రజలకు కల్పించినందుకుగాను తాలెల్మ ఈశ్వర్ మరియు వారి



కుమారుడు తాలెల్మ కార్తీక్ లను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో టి.రాము, శివ, చంద్ర శేఖర్, పవన్, నవీన్, బిల్లకంటి శ్రీనివాస్, సోమ శంకర్, అనిల్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, నవంబర్ 24,(తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ - 2025 లో ప్రథమ స్థానం సాధించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు రోహన్ రెడ్డి, తహేర యూసుఫ్, ఖాజా మొయినుద్దీన్ లను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఈ రోజు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు సదాశివపేట పట్టణ మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్న ఈ టాలెంట్ టెస్ట్ లో జీనియస్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినందుకు అభినందనలు తెలిపారు అలాగే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ విజేత అయిన ఉమ్మడి మెదక్ జిల్లా టీం సభ్యురాలు మరియు జీనియస్ విద్యార్థిని యూ .అక్షర ను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. జీనియస్ స్కూల్ విద్యార్థులు , అన్ని రంగాలలో ప్రథమ స్థానం సాధిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో లో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి,



ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, ఉమారాణి, సాయి కిరణ్ పాల్గొన్నారు

# మహిళల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**-మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతిలో భాగంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ**

**అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 24 (తెలంగాణ పత్రిక):**

-మహిళల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని శివ గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాష్ట్రంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక పథకాలను అమలుచేస్తుందని తెలిపారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా



ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు,ఇందిరా మహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు,క్యాంటిన్లు,సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ,ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం,వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.ఈ



కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ బాస్కర చారి,ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి,ఎంపీడీవో శ్రీవాణి,మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,మాజీ మండల కో-ఆప్షన్ గౌస్ పాషా,మాజీ ప్రజాప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,సెర్ప్ పీడి లీల కుమారి, వివిధ శాఖల అధికారులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ కార్యాలయం లో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతిపై దర్యాప్తు జరిపించాలి

**- భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి**
**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రజావాణి యందు ఫిర్యాదు**

**హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.24**

హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న అధికారి అవినీతిపైన వారు ఇచ్చినటువంటి పర్మిషన్లపై విజిలెన్స్ మరియు జిల్లా అధికారులు సమక్షంలో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ తవ్వ వేణుగోపాల్ రెడ్డి సోమవారం రోజున ప్రజావాణి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది ఈ టి పి ఎస్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ భూముల్లో మరియు అక్రమ కట్టడాలు సెట్ బ్యాక్ లేకుండా కడుతున్న బిల్డింగులు మరియు బహుళ అంతస్తుల భవనాలు ప్రభుత్వ నిబంధనలేని రియల్ ఎస్టేట్ వ్యాపారుల నిర్వహిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేకపోవడంతో పాటు వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు తీసుకొని ప్రభుత్వ ధనాన్ని గాని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న అధికారిపై శాఖా పరమైన మరియు విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రజావాణి కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది



Prajavani Acknowledgement Receipt

Name:K.Venugopal Reddy
Mobile No. : 9494993480
Address:Husnabad,Husnabad,Husnabad
Village:HUSNABAD
Mandal:HUSNABAD
Grievance Subject:Requests

Your Grievance is Registered vide Registration no.HSBDNP/E/2025/00015 On24-11-2025Please keep registration number for all future correspondence. Your Grievance is sent to MUNICIPAL COMMISSIONER HUSNABAD

ఒక నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చే ముందు ఇది ప్రభుత్వ భూమి లేక సొంతదారదేనని విచారణ జరిపించకుండా డబ్బులు ఇస్తే అవినీతికి పాల్పడి ప్రభుత్వ భూముల యందు కూడా పాత పర్మిషన్లతో చూసుకొని కొత్త పర్మిషన్లు ఇవ్వడం జరిగింది అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండదండలుగా ఉంటూ నాలా మరియు లేఔట్ లేకున్నా కూడా ఇష్టానుసారంగా వారి దగ్గర నుండి లక్షల రూపాయలు తీసుకొని ఎవరు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు ఇవ్వనటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూముల యందు రోడ్డు వారు పెట్టినటువంటి ఖనిలు తొలగించడం జరిగింది అలాగే అక్రమంగా కట్టిన ఇండ్లకు విద్యుత్ పరిమిషన్లు నెట్ బ్యాక్ లేకుండా కట్టిన ఇండ్ల వద్ద నుండి 50 వేల నుండి లక్ష రూపాయలకు డిమాండ్ చేస్తూ వేములకొండ ఉండడం జరుగుతుంది ఈ అవినీతి అధికారి ద్వారా హుస్నాబాద్ పూర్తిగా అవినీతిమయంలో మున్సిపల్ శాఖ కార్యాలయం ఉన్నది వీటిని పైన విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణి యందు ఫిర్యాదు చేయడం జరిగింది వీటి అన్నిటిపై విచారణ జరిపించకుంటే ప్రజా సమాచార చట్టం ద్వారా ప్రజావాణి యందు ఫిర్యాదు చేస్తామని తెలియజేయడం జరిగింది.

# హలో కళాకారులు... చలో కరీంనగర్

**-ఈనెల 28న కళాభారతి లో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సు**
**- సకల వృత్తి కళాకారులు విజయవంతం చేయండి**

**హుస్నాబాద్ నవంబర్ తెలంగాణ పత్రిక.24**

గవర్నర్ గారిచే రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య చేతుల మీదుగా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ ఈరోజు ముల్కనూరులో అంబేద్కర్ కూడలి వద్ద ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ చే రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ఆవిర్భావ రాష్ట్ర సదస్సు పోస్టర్ను వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు వారితో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్ల పెళ్లిసంధ్య ఈనెల 28 కరీంనగర్ లోని కళాభారతిలో జరిగే తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సుకు సకల వృత్తి కళాకారులు అధిక సంఖ్యలో రావాలని ఆమె పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్ల పెళ్లి సంధ్య విజ్ఞప్తి చేశారు. తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారులు ఎంతోమంది ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . రాష్ట్రంలో బోనాల పండుగకు బతుకమ్మ వేడుకలకు కళాకారులకు తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ద్వారా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈనెల 28న కరీంనగర్ లోని కళాభారతిలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అధిక సంఖ్యలో జానపద సకల వృత్తి కళాకారులు హాజరై



సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఇంటలెక్షన్ ఫోరం కోఆర్డినేటర్ డాక్టర్ ఇదిలాపురం తిరుపతి బాలల హక్కుల ప్రజా వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి బైరి చంద్రశేఖర్ ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షురాలు గొల్లైన బాలమని తాళ్ల పెల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మణ చందా మండల కేంద్రంలోని నడి ఊరిలో ఉన్నటువంటి లైసెన్స్ మద్యం దుకాణాలను తీసివేయాలని జిల్లా కలెక్టర్ కు గ్రామ సభ్యుల పిర్యాదు

**-వెంటనే స్పందించిన కలెక్టర్ యంత్రాంగం**

**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి నవంబర్ 24 తెలంగాణ పత్రిక**

లక్ష్మణ చందా మండల కేంద్రంలో ఉన్నటువంటి లైసెన్స్ వైన్స్ మద్యం దుకాణాలను ప్రతి ప్రదేశం నుండి అనగా రైతు వేదిక కుటుంబాలు నివసించే స్థలాలకు దగ్గరగా మరియు చర్చిలకు దగ్గర ఉండకుండా స్కూళ్లకు దగ్గర ఉండకుండా దేవాలయాలకు దగ్గర ఉండకుండా ఊరు చివరన ఎవరికి ఇబ్బంది కలగని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ముఖ్యంగా స్త్రీలకు ఇబ్బంది ఉండకుండా మద్యం దుకాణం ఊరు బయట ఏర్పాటు చేయమని నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది అలాగే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపరింటెంట్



గారికి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది ఇకమీదట మద్యం దుకాణాలు ఊరు బయట ఉంచమని ఫిర్యాదులు కోరడం జరిగింది వీటి ఫిర్యాదు ఇవ్వడానికి గ్రామ సభ్యులు, యువకులు గ్రామ పెద్దలు తదితరులు వెళ్లడం జరిగింది.

## ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలి అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశం.

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 24**



కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ లు,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, ఉమారాణి, సాయి కిరణ్ పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు నియోజకవర్గం నవంబర్ 24 తెలంగాణ పత్రిక**



అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కాలనీలో బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఎంపీఓలకు ఘన సన్మానం

**దేవరుప్పుల, నవంబర్ 24 తెలంగాణ పత్రిక):**



దేవ రుప్పుల ఎంపీడీవో మేనక పౌడెల్ ను, ఎంపీఓ వెంకటేష్ ను మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ - 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి దేవరుప్పుల మండల నూతన ఎంపీడీవో గా నియామకం పొందిన కుమారి మేనక పౌడేల్, గ్రూప్ - 2 ద్వారా ఎంపీ ఓ గా నియామకం పొందిన వెంకటేష్ ను వారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీ ఓ మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో జీపీ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి బస రామచందర్, అధ్యక్షులు సంగి కరుణాకర్, ప్రతినిధులు వెంకటరెడ్డి, ఉప్పలయ్య, సోమరాజు, శ్రీనివాస్, యాదగిరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులు నిర్లక్ష్యంగా . . . రోడ్డుపై ప్రయాణమెలా...!

**-ప్రగతి నగర్ అలీఫ్ సెంటర్‌లో ప్రమాదాల పాలు అవుతున్నాహనదారులు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 24: :**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అలీఫ్ సెంటర్‌లో ఇటీవల వేసిన డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు నాణ్యత లోపంతో తీవ్ర విమర్శలకు గురవుతున్నాయి. పైప్ లైన్ వేసిన తరువాత రోడ్డు పూడ్చే ప్రక్రియను అధికారులు సరిగా నిర్వహించకపోవడంతో రహదారిలో పెద్ద గుంటలు, ఖాళీలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రత్యేకంగా కార్లు, బైకులు ఆ గుంటల్లో దిగబడి దెబ్బతింటున్న సంఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ – "డ్రైనేజ్ పనుల తర్వాత పూడ్చడం సరైన విధంగా చేయకపోవడం వలన ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కాకపోవడం విడ్డూరమన్నారు. ప్రజల సొమ్ముతో జరుగుతున్న పనులపై ఇలా నిర్లక్ష్యం చూపడం తీవ్రంగా ఖండించాల్సినవిషయం" అని మండిపడ్డారు. సరైన పద్ధతిలో వెంటనే రోడ్డు మరమ్మతులు చేసి, ప్రమాదాలకు అతీతంగా మార్చాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన పనుల్లో ఇలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోవడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు.

## కొల్లూరులో ఇందిరమ్మ చీరల పంపిణి



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 24(తెలంగాణ పత్రిక)

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టినా కార్యక్రమములో బాగంగా కొల్లూరులో ఇందిరమ్మ చీరల పంపిని కార్యక్రమాన్ని చెపట్టారు ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ అధికారులు పెద్దల అధ్వర్యం లో జరిపించారు ఇట్టి కార్యక్రమములో గ్రామ పెద్దలు నందు పాటిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్ ఎఫ్ఏ అధికారి చింతలగట్టు సుబాకర్ మహిళా సంగాల సిఏ మరియమ్మ, విఓ నాయకురాలు శివానంద,బుజ్జమ్మ,నాయకులు ఎం విష్ణు బీరప్ప ఈశ్వర్ సంగమేష్ శేఖర్ బాబీ పాటిల్ జీవన్ మరియు గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పేదల వివాహాలకు అండగా బి టి ఆర్ ఫౌండేషన్



ఇల్లంతకుంట నవంబర్ 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం ఓగులపూర్ గ్రామానికి చెందిన గంట. దేవయ్య యాదవ్ %-% దేవేంద్ర దంపతుల కుమార్తె పూజిత %-% శివ ప్రసాద్ యాదవ్ వివాహం నిమిత్తం 10, వేల విలువైన టేక్ మంచాలను బి టి ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి.ఈ సందర్భంగా బేంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు మా ఫౌండేషన్ తరపున ఎల్లప్పుడూ సహాయం అందిస్తూనే ఉంటాం. గ్రామాల్లోని యువకులు, సేవా ప్రతినిధులు సమాచారం అందిస్తే మరింత మందికి చేరగలుగుతాం"అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు:పెంటల వేణు, ఎరుకల శ్రీనివాస్, ఎరుకల రాకేష్, ఎరుకల సుధాకర్, ఎరుకల తిరుపతి, అవుల యువరాజ్, గంట పర్శరములు, అలువాల శేఖర్, ఆవుల సాయిరాం, ఎడ్ల రాజు, నిజానం అరవింద్, గుండా అభి, దూది వెంకట్ రెడ్డి, దూది ఎల్లారెడ్డి, పున్ని ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు .

## జన్నారంలో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

జన్నారం మండల ప్రతినిధి నవంబర్24(తెలంగాణ పత్రిక)



ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారంలోని డ్వాక్రా మహిళలకు కాంగ్రెస్ నాయకులు సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి, మహిళల ఉన్నతి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తెస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎల్లా లావణ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ అజారుద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు కట్టెకోల మహేష్, జిలకర గంగన్న, పాపా గౌడ్,సీసీ మహేందర్,ప్రకాష్,శిరీష,డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## భీమారం సూపరింటెండెంట్ గా రాకేష్

భీమారం, నవంబర్ 24, తెలంగాణ పత్రిక:



భీమారం మండల ఎంపీడీఓ కార్యాలయం సోమవారం రోజున సూపరింటేడెంట్ గా పదవి బాధ్యత తీసుకున్న రాకేష్ కి భీమారం మండల కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ , బూనేని సుధాకర్, లు ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి వ్యక్తిగత సహాయకులు గా ప్రజా క్షేత్రం లో మంచిపేరు ఉన్న వ్యక్తి భీమారం మండలానికి రావడం చాలా సంతోషకరం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మధుసూదన్ పాల్గొన్నారు.

# జన్నారంలో బీసీల భగ్గు: రిజర్వేషన్ల లెక్క తేలాల్సిందే!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 24:

మంచిర్యాల జిల్లా: జన్నారం మండలంలో గ్రామ పంచాయతీలకు బీసీ రిజర్వేషన్లు కేటాయించడంలో భారీ అవకతవకలు జరిగాయంటూ స్థానిక బీసీ సంఘం నాయకులు సోమవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కేవలం రెండు స్థానాలు మాత్రమే కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. వందలాది వాహనాలు నిలిచిపోయాయి. ?నియమం ఏం చెప్తుంది? జన్నారం మండలంలో ఉన్న 29 గ్రామ పంచాయతీల్లో, 50% రిజర్వేషన్ల పరిమితిని మించకుండా, బీసీలకు కేటాయించాల్సిన 20% వాటా ప్రకారం సుమారు 7 స్థానాలు కేటాయించాల్సి ఉంది. ?కేటాయింపు ఎంత? అధికారులు కేవలం చింతలపల్లె, లింగయ్యపల్లె అనే రెండు చిన్న పంచాయతీలను మాత్రమే బీసీలకు కేటాయించారు. ఇది తమకు అన్యాయమని సంఘం ఆరోపిస్తోంది. ?ఎంపీడీవోకు వినతి: మండల బీసీ సంఘం తరఫున ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్‌కు వినతిపత్రం సమర్పించారు. రిజర్వేషన్లను తక్షణమే సవరించి, 7 స్థానాలు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ?పరిధి దాటిన అంశం: రిజర్వేషన్ల మార్పు తన పరిధిలో లేదని ఎంపీడీవో స్పష్టం చేయడంతో, బీసీ సంఘం నాయకులు ఆందోళన బాట పట్టారు. ?కోదూరి చంద్రయ్య (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం):



"బీసీలకు న్యాయంగా దక్కవలసిన 7 స్థానాలను కావాలనే తగ్గించారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి. రిజర్వేషన్లను సవరించే వరకు మా పోరాటం ఆగదు." ?ఈ నిరసనలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు కోదూరి చంద్రయ్య, కడార్ల నర్సయ్య, ఆదేపు లక్ష్మీనారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు కొంతం శంకరయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, రాగుల శంకర్, రాజకీయ పక్షాల నేతలు సులువ జనార్దన్ (బీఆర్ఎస్), కనికరపు అశోక్ (సీపీఐ-ఎం), మహిళా నాయకురాలు జయమ్మ, మోకు దెబ్బ నాయకులు ఒల్లాల నరస గౌడ్, ఆంధ్ర పురుషోత్తం, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, సుతారి వినయ్ సహా పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, నవంబర్,24, తెలంగాణ పత్రిక.

ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో సగ్గు లావణ్య శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు



అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ



కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వమన్న సంకల్పం అని అన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో గంభీరావుపేట

**-నాడు మున్సిపాలిటీ నేడు కనీస వసతులు లేని గ్రామపంచాయతీ...**

**-నేతలు మారిన రాతలు మారని దుస్థితి...**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 24

?రాజన్న సిరిసిల్ల సిద్దిపేట కామారెడ్డి జిల్లాల సరిహద్దులలో గంభీరావుపేట మండలం ఉంటుంది మూడు జిల్లాల సరిహద్దులను ఆనుకొని ఉన్న మండలం కానీ అభివృద్ధి నోచుకోక దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది గత కొద్ది సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా ఉన్న గంభీరావుపేట నేడు కనీస వసతులు లేకపోవడం శోచనీయం ఇక్కడి ప్రజలు మా గోడు వినండి అంటూ మండల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ మండలానికి అయినా రోడ్లు బాగుంటేనే రవాణా వ్యవస్థతో మండలం అభివృద్ధి పతంలో ముందుకు నడుస్తుంది కానీ ఇక్కడ ఎన్నికలు వచ్చినప్పుడు పోటీ చేసే అభ్యర్థి రోడ్డు వెడల్పు చేస్తాను అని చెప్పడం ఇక్కడి ప్రజలు వారిని నమ్మి ఓట్లు వేయడం వారు గెలిచాక అట్టి మాటలను




నిలబెట్టకపోవడంలో విఫలం అవ్వడం షరా మామూలే.. నాయకులు ప్రజలను మభ్యపెడుతూ ఓటు వేసేదాక ఓడ మల్లన్న ఓటు వేశాక బోడ మల్లన్న అన్నట్టుగా ఉన్నది గంభీరావుపేట మండల దుస్థితి...రోడ్లు బాగా లేకపోవడంతోనే మా మండలం అభివృద్ధికి నోచుకోలేదని ఇక్కడ ప్రజల విశ్లేషకుల మాట..ఎంతోమంది నాయకులు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తూ గెలవగానే ప్రజల సమస్యలను పక్కన పెట్టడంతోనే మండలానికి ఈ



దుస్థితి వచ్చిందంటూ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ మా మండలాన్ని అభివృద్ధి బాధ్యత ఎవరు తీసుకుంటారు అన్న ప్రశ్న ప్రజల్లో మెదులుతోంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని వెనుకబాటును రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలని రైతులు, విద్యార్థులు, ప్రజా సంఘాల వారు కోరుతున్నారు

# ప్రజావాణిలో ఒక్కొక్క ఫిర్యాదు దారునితో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని

**-సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన**

**-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,24 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 12 పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, కి నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య



లను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను



సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో బీసీలకు అన్యాయం రిజర్వేషన్ల పునర్విభజన కోరుతూ బీసీ నాయకుల వినతి

(తెలంగాణ పత్రిక నవంబర్ 24 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేవలం 54 సర్పంచ్ స్థానాలు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయం అని బీసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీసీలకు శాస్త్రీయ పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలంటూ, ఈరోజు వారు ఖమ్మం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో మొత్తం 571 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ, బీసీలకు కేవలం 54 స్థానాలు మాత్రమే రాకపోవడం అసమంజసమని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా






రఘునాథపాలెం, తిరుణాయపాలెం మండలాల్లో ఒక్క గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానమూ బీసీలకు కేటాయించకపోవడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల నిజమైన జనాభా ఆధారంగా సముచిత రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లా స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ సంఘ నాయకులు మేకల సుగుణరావు, దరిపల్లి వీరబాబు, పిట్టల నాగేశ్వరరావు, యాదాల నాగేశ్వరరావు, కొలిచెర్ల గీత తదితరులు పాల్గొన్నారు.

# 1 కోటి 10 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల**
**-అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి**
**-అభివృద్ధిలో నంబర్ 1 డివిజన్ గా చిల్కానగర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 24 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 10 లక్షల రూపాయలతో పలు కాలనీలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు బీరప్ప గడ్డ మస్జిద్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో పలు వీధుల్లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులకు ఈస్ట్ కళ్యాణపురి



బ్యాంక్ కాలనీ లోనీ ఉద్యానవనాల్లో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో పలు మౌలిక వసతుల ఏర్పాటుకు పిల్లల ఆట పరికరాలు (ప్లే ఎక్విప్మెంట్) వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్ సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు పనులకు కళ్యాణ్ పూరి లో నూతన వాటర్ పైప్లైన్ ఏర్పాటుకు చిల్కానగర్ అంబేద్కర్ స్టాచ్యూ వెనుక నుండి డాక్టర్ అశోక్ హాస్పిటల్ క్లినిక్ వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 100 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో డీ ఈ వెన్నెల గౌడ్ ఏ ఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు బస్తీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలలో నాసిరకం భోజనం

**-మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్**

గంగాధర నవంబర్ 24 (తెలంగాణ పత్రిక) :

కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని మధురానగర్ కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలను మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. మెస్‌ను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసున్నారు. అనంతరం తను మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో ఎలాంటి నాణ్యత లేదని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను వివరించారని గత వారం రోజులుగా పాఠశాలకు కూరగాయలు రాకపోవడంతో పప్పు, చారు, కోడిగుడ్డుతో మాత్రమే భోజనం



అందుతున్నట్లు విద్యార్థులు వాపోయారని అన్నారు. అదేవిధంగా, అన్నం సరిగా ఉడకక ముద్దముద్దగా వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. చలికాలం నేపథ్యంలో ప్రతిరోజూ వేకువజామున 3 గంటలకు లేపి చన్నీటితో స్నానం చేయమని బలవంతం చేస్తుండటంతో

చాలామంది విద్యార్థులు జ్వరాలు, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. కూరగాయలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు 9 నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో సరఫరా ఆగిపోయిందని ఆర్‌సిఒ వెల్లడించినట్లు తెలిపారు. మాంసాహార భోజనం కూడా నెలలుగా అందించడం లేదని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించి, గురుకులంలో నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ రావు విజేందర్ రెడ్డి, దామోదర్ సాగర్ గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్

**-(టి.జి.పి.ఏ.) నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా వరకాల విజయకుమారి. ఎన్నిక.**

(తెలంగాణ పత్రిక నవంబర్ 24 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ %ు+ూూ% రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిన్న హైదరాబాద్ నందు టి.జి.పి.ఏ. వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారికి అందించాల్సిన వసతులు,సౌకర్యాల కొరకు టి.జి.పి.ఏ.కృషి చేస్తుందన్నారు. గురుకులాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల పక్షాన టి.జి.పి.ఏ.శక్తివంచన లేకుండా




పనిచేస్తుందన్నారు. కార్యవర్గ సమావేశ అనంతరం అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ నీ నియమించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరకాల విజయకుమారి ని నియమిస్తూ నియామాక ఉత్తర్వులు అందించారు. నూతనంగా

టి.జి.పి.ఏ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వరకాల విజయకుమారి మాట్లాడుతూ. నా మీద నమ్మకంతో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళనైన నాకు జనరల్ కమిటీలో అవకాశం కల్పించినందుకు ఫౌండర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా టి.జి.పి.ఏ.ను బలోపేతం చేస్తూ గురుకుల పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్,ఉపాధ్యక్షులు కోట లోకేష్ మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు,జిల్లా కమిటీల నాయకులు,మండల, అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.

# మార్చాల గ్రామంలో ఔషధ మొక్కలు నాటిన విద్యార్థులు...

**-కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సభ్యులు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల మండలం కల్వకుర్తిలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు పాఠశాల విద్యాశాఖ తెలంగాణ వారి ఆధ్వర్యంలో 100కు పైగా ఔషధ మొక్కలు నాటడం జరిగింది. చెట్టమ్మ డిక్లరేషన్ ఇంకుడు గుంత కంపోస్ట్ పిట్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుడమి మాస పత్రిక సంపాదకులు రమేష్ రావు మాట్లాడుతూ ప్రకృతిలోని ప్రతి మొక్క ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ప్రకృతి మనకి ఇచ్చిన వరం ఔషధ మొక్కలని వాటిని




కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కరోనా కష్టకాలంలో ఈ ఔషధ మొక్కలు ప్రాణాధారమైనదని ఈ పాఠశాలలో షుగర్ క్యాన్సర్ లివర్ చర్మ సంబంధమైన వ్యాధుల నివారణకు ఉపయోగించే మొక్కలను నాటడం జరిగిందని వీటిని విద్యార్థులు ఉపాధ్యాయులు సమన్వయంతో కాపాడుకోవాలని

కోరారు ఈ పాఠశాల ప్లాస్టిక్ ఫ్రీ పాఠశాలగా ఎదగాలని ప్లాస్టిక్ ను ప్రోత్సహించరాదని కోరారు. పర్యావరణ కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర బాధ్యులు షాఫీఉద్దీన్ ప్రతి మొక్క గురించి వాటి ఔషధ గుణాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ మద్దిలేటి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకటరమణ ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీనివాసులు,ఆనంద్ కుమార్ రెడ్డి,గోపాల్, ప్రసన్న,రామకృష్ణ,జయపాల్ ,నరసింహ మరియు విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

# చందానగర్ సర్కిల్ సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 24, ( తెలంగాణ పత్రిక )

సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ డీ. శశి రేఖ,రెవెన్యూ సెక్షన్ ఏ ఏమ్ సి. మనికరణ్ , టౌన్ ప్లానింగ్ సెక్షన్, రమేష్, ఏ ఏమ్ ఓ హెచ్ డా. కే. ఎస్. రవి, ఇంజనీరింగ్ సెక్షన్, ఇందిరా బాయ్, ఎంతోమోలోజీ సెక్షన్ ఆర్.చిన్న, యుబిడి సెక్షన్, సమీర, ఎలక్ట్రికల్ సెక్షన్ లక్ష్మి ప్రియా, ప్రజావాణి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు, చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ డీ, శశి రేఖ, చెప్పడం జరిగింది వచ్చిన పిర్యాదులు 1. టౌన్ ప్లానింగ్ -03. 2. ఇంజనీరింగ్ -1 3. రెవెన్యూ-1 4. శానిటేషన్ -3. 5. ఎలక్ట్రికల్-1 6. యు బి డి -1. మొత్తం ఫిర్యాదు=10..

# పిఎన్ఎమ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**-కరపత్రాల ఆవిష్కరణలో డబ్బికార్ మల్లేష్**



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 24:(తెలంగాణ పత్రిక):-

ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక పిఎన్ఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6 7తేదీలలో మాడుగులపల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా ఎనిమిదవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజానాట్యమండలి ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ జానపద కళలను తట్టి లేపేందుకు కళాకారులలోని చైతన్యాన్ని పెంపొందించచేస్తున్న పిఎన్ఎమ్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ మహాసభలకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పల్ల ప్రసాదు, కుమ్మరి సైదులు బసవరాజు వెంకన్న, జడ వెంకటయ్య, మంద మోసు, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో నూతన అప్కారి పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన పట్నం మహేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 24 తెలంగాణ పత్రిక:



ఘట్కేసర్ నారపల్లి పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రోహిబిటేషన్ - ఎక్సస్ పోలీస్ స్టేషన్ ఒకే ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది సుదీర్ రెడ్డి కలిసి ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపాల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ వాయుకు నిజామాబాద్ నుంచి శృతి ఎంపిక

నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 24, తెలంగాణ పత్రిక



నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రానికి చెందిన జనగామ శృ తి అగ్నివీర్ వాయుకు ఎంపికైంది.. సాధారణ కుటుంబానికి చెందిన శృతి ప్రాథమిక విద్య, ఇంటర్మీడియెట్ స్థానికంగానే పూర్తి చేసింది. తండ్రి శ్రీనివాస్ గౌడ్ కష్టపడి కూతురును చదివించాడు. తల్లి లావణ్య గృ హిణి. తల్లిదండ్రుల కష్టాన్ని చూస్తూ పెరిగిన శృతి సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఘట్ కేసర్ లోని డిఫెన్స్ మహిళా కళాశాలలో మూడేళ్లుగా శిక్షణ పొందుతోంది. ఇటీవల ప్రకటించిన అగ్నివీర్ వాయు మహిళల కేటగిరీలో తెలంగాణ నుంచి ఏడుగురు ఎంపిక కాగా శృతి రెండో స్థానంలో నిలిచి తన స్వప్నాన్ని సాకారం చేసుకుంది...

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 24

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్ పై అవగాహన సదస్సు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మండల రెవిన్యూ తహసిల్దార్ నిమ్మ తోట నాగ భవాని అధ్యక్షతన, రాష్ట్ర ప్రభుత్వం 5వ, తరగతి నుండి 10వ, తరగతి ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్న, ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 5వ తరగతి నుండి 8వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ బాలురకు సంవత్సరానికి 1000 రూపాయలు, బాలికల కు 1500వందల రూపాయలు. 9వ తరగతి, 10 వ తరగతి ప్రభుత్వ అలాగే ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు, డేస్కాలర్లకు 3500 వందల రూపాయలు, హాస్టలర్స్ కు 7000 వేలు. రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని. ఈ స్కీమ్ కి సంబంధించిన అర్హతలు 1. ఆదాయం ధృవీకరణ పత్రం, 5 నుండి 8 తరగతుల వారికి 2,00,000/ లు, 9 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2,50,000 /- ఆదాయం లోపు ఉండవలెను. 2. ఆధార్ కార్డు 3. కుల ధ్రువీకరణ పత్రం, 4. బ్యాంక్ అకౌంట్, పైన పేర్కొన్న ధ్రువ పత్రములతో విద్యార్థులు, చదువుతున్న స్కూలుకు కేటాయించిన లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి జింజిరాల రవికుమార్ తెలిపారు. ఇతర వివరములకు హెచ్ టి టి పి: తెలంగాణ పి ఏ ఎస్ ఎస్. సి జి జి.జి ఓ వి.ఇన్. ను సందర్శించవలెను. ఈ సమావేశంలో మండల విద్యాధికారి జింజిరాల రవికుమార్, హెచ్ డబ్ల్యు ఓ ఎస్. ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్‌లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం, సిరిసిల్ల చేనేత అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారాలపై నాయకులతో శ్రీనివాస్ చర్చించినట్లు సమాచారంం

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**-కేశవ నగర్ లో ప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 24.





శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ లో స్థానిక ప్రజా సమస్యలపై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ బస్తీల అభివృద్ధికి ఎల్లవేళలా నిధులు అందుబాటులో ఉంచి సహకరిస్తున్న కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు శేఖర్,రాజు, శ్రీను, యాదయ్య, నగేష్, గోవింద్,బాబు, శ్రీశైలం,కేశవ నగర్ అధ్యక్షులు లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు నరసింహ, యాదయ్య,ప్రధాన కార్యదర్శులు శివ, నాగరాజు,కుమార్, జాయింట్ సెక్రెటరీ గణేష్, వీరేశ్, వెంకటేష్, వంశీధర్,ట్రెజరర్ కర్ణ, హరి బాబు, దేవరాజ్, హనుమంతు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నవీన్, నరసింహ, పవన్, కురుమంతు, నవీన్, శివ, కార్తీక్, తరుణ్, కిట్టు, నరేష్, సురేష్, నరసింహ,కేశవ నగర్ బస్తీ వాసులు, జి.హెచ్.ఎం.సి అధికారులు , వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ , స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కమిషనర్ ని వెంటనే బదిలీ చేయాలి...

**-ప్రస్తుత కమిషనర్ ని రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు**

**-పూర్తి విచారణ చేసి వెంటనే బదిలీచేయాలి**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 24:



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుత కమిషనర్ ని వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేసి, ఐఏఎస్/గ్రూప్-1 అధికారి కమిషనర్‌గా నియమించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా సమర్పించిన ఫిర్యాదులో నిజాంపేట్ కార్పొరేషన్ ప్రస్తుత కమిషనర్ అనర్హత ఆధారంగా నియమించబడ్డారని ఆకుల సతీష్ ఆరోపించారు. మౌలిక వసతుల కొరత, ప్రజా రక్షణపై నిర్లక్ష్యం, అవినీతికి సంబంధించిన ఆరోపణలు ఉన్నాయన్నారు. ఫిర్యాదిదారుల అంశాలపై పూర్తి స్థాయిలో స్వతంత్రంగా విచారణ చేసి, తక్షణ చర్యలు చేపట్టి కమిషనర్‌ను బదిలీ చేయాలని కోరారు. హిందూ వైకుంఠధామానికి గతంలో 3.20 ఎకరాలను కేటాయించిన ఉత్తర్వుల ప్రకారం, ఇతర మతస్థులకు కేటాయించినట్లుగా హిందువులకు కూడా కేటాయించాలని అన్నారు. మరోవైపు మినీ-స్టేడియం కోసం 5 ఎకరాల కేటాయింపు చేయాలని ప్రజావాణి ద్వారా అడిషనల్ కలెక్టర్ ని కోరారు.

## సిరిసిల్ల చేనేత గుండె చప్పుడు వినగల నాయకుడు సంగీతం శ్రీనివాస్

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు సంగీతం శ్రీనివాస్‌కు, సిరిసిల్ల పద్మశాలి వస్త్ర పరిశ్రమ యజమానులు మంచే శ్రీనివాస్ మరియు సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు దూడం శంకర్ మరియు సిరిసిల్ల కాటన్ పరిశ్రమ యజమానులు ప్రజలు పెద్ద ఎత్తున ప్రశంసల జల్లు కురిపించి ఘనంగా సన్మానించారు.

## తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు

**రాజపేట లోని 5 ఇండ్లలో దొంగతనం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 26



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని రాజుపేట గ్రామంలో తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఐదు ఇళ్లల్లో సోమవారం దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన సుద్దాల దేవవ్వ ఇంటిలో మూడున్నర తులాల బంగారము, 58 తులాల వెండి, రూ.50 వేల నగదు, దిడ్డి మనెవ్వ ఇంటిలో నాలుగు తులాల బంగారము, రూ.32 వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. మరో మూడిండ్ల తాళాలను పగలగొట్టిన వారి ఇండ్లలో నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న వెంటనే సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించారు. స్థానిక ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థినీలకు మహిళలకు రక్షణ కల్పించడం లో ప్రభుత్వ పాలకులు విఫలం






**-యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 24: (తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక యుటిఎఫ్ భవనంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ గర్ల్స్ కన్వేక్షన్ ప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కన్వేక్షన్ లో యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ దేశంలో గని రాష్ట్రంలో గాని విద్యార్థినిలపై మరియు మహిళలపై హత్యలు అగైత్యాలు లైంగిక వేధింపులు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని ఆడవారు వంటింటి కుందేలు కాదని సమాజంలో సగభాగంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తూ మగవారితో సమానంగా ఎంతో పనిచేస్తున్న నేటికీ సమాజం ఆడవారిని బానిసల్లాగా చూడటం దుర్మార్గమన్నారు. ఈ సమాజంలో మహిళలపై జరిగే దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులపై జరిగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన గర్ల్స్ కమిటీ పని చేయాలని అన్నారు. విద్యార్థులు అధ్యయనం పోరాటంతో ముందుకు సాగాలని ఎంతోమంది విద్యార్థుల త్యాగ పోరాటం ఫలితంగా నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీ నాయకులకు చుట్టాలుగా మారాయి తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదిగవచ్చని సమాజంలో విద్యార్థులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు తగ్గుతాయని అన్నారు. ముఖ్యంగా పోలీసు వారు షీ,టీమ్ లను అన్నీ జూనియర్ కళాశాలలో గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు లాంటి పెట్టి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, తాప్రా సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, మూడవత్ జగన్ నాయక్, ధీరవత్ వీరన్న నాయక్, ఎస్ఎఫ్ఐ బ్రాండ్ కూడా డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ వెంకటేష్, సుభాని, మమత, కీర్తన, తన ప్రసన్న కావ్య అంజలి హసీనా పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 24.

శేర్లింగంపల్లి చందానగర్ సర్కిల్ 21 ముందు మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ చందు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల శ్రమకు తగ్గిన ఫలితం లేదని సమాన పనికి సమాన వేతనం మున్సిపల్ కార్మికులకు 26,000 ఇవ్వాలని అదేవిధంగా గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేసిందని ప్రస్తుతం పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు ప్రతి మున్సిపల్




కార్మికులకు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు చందు యాదవ్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు చేస్తున్న శ్రమకు తగిన విధంగా వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సంవత్సరానికి 15 రోజుల క్యాజువల్ మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని జాతీయ పండుగలకు సెలవులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కొమ్ము పరమేష్ అసిస్టెంట్ సెక్రటరీ జై శ్రీనివాస్ కొండలయ్య మహేందర్ అంజి బిక్షపతి మధు బాలకృష్ణ మొగులమ్మ ఏకలవ్య లావణ్య లతా జయమ్మ బుజ్జమ్మ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ మేడానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# కఠినమైన శిక్షలతో నేరాల అదుపు సాధ్యం

- మద్యం సేవించి వాహనం నడిపి మహిళా మరణానికి కారణమైన ఆటోడ్రైవర్ కు 10 సం" కఠిన కారాగార శిక్ష మరియు రూ 8500/- జరిమాన విధించిన - అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి
- 19 పదిమంది సాక్షుల వాంగ్మూలం.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 24:-

శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. కేసు వాదించిన పిపి షాహినా సుల్తానా. నిందితుని వివరాలు. షేక్ జావిద్ పాషా (28) ఎస్/ఓ మౌలానా,ఆటో డ్రైవర్ న్యూ కాలనీ,బోథ్. వివరాలలో 24 మార్చ్ 2021 వ రోజున బోథ్ గ్రామస్తులరాలైన బాధితురాలు పవర్ నిర్గుణ సోనాల గ్రామం నందు కూరగాయలు అమ్మి తిరిగి బోథ్‌కు వస్తున్న క్రమంలో, సోనాల ఆటో స్టాండ్ నందు మద్యం సేవించి ఉన్న నేరస్థుడు షేక్ జావిద్ పాషా(35) ఎస్/ఓ మౌలానా అనే వ్యక్తి ఆటోలో బోథ్ పట్టణానికి చెందిన చంద్రమోహన్, గంగారెడ్డి, అర్చన, అఫ్రోజ్,



శ్యామల మరి కొంతమందితో బోథ్ వైపు వస్తున్న క్రమంలో, ఇదివరకే మద్యం సేవించి అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా ఆటోని నడుపుతూ టివిటి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోని ఢీకొట్టగా రెండు ఆటోలు పల్టీలు కొట్టి ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలు అయినవి. అందులో ప్రయాణిస్తున్న బాధితురాలు పవర్ నిర్గుణ తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో మరణించినది. మిగిలిన వారికి గాయాలు కాగా ఆసుపత్రి నందు చికిత్స చేయడం జరిగింది. ఈ సంఘటన పై బాధితురాలి కొడుకు పవర్ అరవింద్ ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై రాజు, క్రైమ్ నెంబర్ 31/21, సెకషన్ 304 -II ,338,337 ఐపీసీ ల తో కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి సీఐ ఎం నైలు కేసు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. ఈ కేసు నందు కోర్టు లైసెన్ అధికారి ఏఎస్ఐ ఏ వెంకటమ్మ, కోర్టు డ్యూటీ అధికారి డి శ్రీనివాస్ 19 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా, పి పి షహీనా సుల్తానా వాదనలు వినిపించి నేరం రుజువు చేయడం జరిగింది. వాదనలు విన్న అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి ముద్దాయిని నేరం రుజుపన చేస్తూ ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ 8500/- జరిమానా విధించడం జరిగింది. కఠినమైన శిక్షలతోనే నేరాలను అదుపు చేయవచ్చని మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఈ కేసు నందు నిరూపణలో ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ పోలీసు అధికారులను ప్రత్యేకంగాఅభినందించడం జరిగింది.

# నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్న ఆవుల సాయవ్వ

- ఇందిరమ్మ ఇళ్లు గృహం ప్రవేశం చేసిన రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

గొల్లపల్లి నవంబర్ 24 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలో బెస్తపల్లె వాడలో ఆవుల సాయవ్వకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి, సోమవారం గృహప్రవేశం చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పించిన "ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం" లక్ష్యంగా ఇందిరమ్మ పథకం వేగంగా అమలవుతోందని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లను మంజూరు చేయడంలో ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు నిర్మాణంలో ఉన్న పనులను



వేగంగా పూర్తి చేసి బిల్లులను పొందాలని సూచించారు. గ్రామాల్లో ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించని పక్షంలో, ఇతర అర్హులైన వారిని ఎంపిక చేసుకునే పరిస్థితి వస్తుందని మంత్రి హెచ్చరించారు ఆవుల సాయవ్వ కుటుంబం గృహప్రవేశం చేసుకోవడం ఆనందదాయకమని పేర్కొంటూ, వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. అనంతరం



కలెక్టర్ ఆవుల సాయవ్వ నూతన గృహంలో భోజనం చేసిన మంత్రి అడ్లూరి కార్యక్రమంలో ఆర్డీవో మదన్మోహన్ ,తాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ జమీల్ , మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కిషోర్, ఎంపిడివో రవీందర్ రావు, ఏపీవో ప్రదీప్ కుమార్ ,మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి మెమోరండం అందజేత

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం. రమేష్ మాదిగ

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 24

ములుగు జిల్లా వెంకటాపురం మండలం, మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో మండల పరిషత్ కార్యాలయం, ఎదురుగా ఉన్న బీసీ మర్రిగూడెం వెళ్లే సిసి రోడ్డు నిత్యం మురికి నీళ్లతో. నిండుకొని వలన వాహనదారులు వెళ్లాలన్నా కాలినడకన వెళ్లే వారికి అత్యంత ప్రమాదకరంగా మారిన రోడ్డు, ఈ రోడ్డు పై



మురికి నీళ్ల నిల్వ , ఉండడం వల్ల రోడ్డు ఇరువైపులా నివసిస్తున్న కుటుంబాలకు రకరకాల వ్యాధులు బారిన పడుతున్నారు. ఇట్టి విషయం పై ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ, మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి మెమోరాండం ఇచ్చి వివరించడం జరిగింది, ఎమ్మెల్యే మాట్లాడుతూ, వెంకటాపురం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవోతో మాట్లాడి ఈ సమస్యని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో గారితో మాట్లాడడం జరిగింది,

# ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ ప్రారంభోత్సవానికి భద్రాచలం డాక్టర్ ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబరు 24

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ ఆఫీసులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాచలం నియోజకవర్గం. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. చేతుల మీదుగా మహిళలకు ఇందిర మహిళా శక్తి చీరలని పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు నుండి 25వ తారీకు



వరకు అన్ని గ్రామాలలో మహిళలకు ఇందిర మహిళా శక్తి చీరలు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మహిళలే దేశంలో మహారాణులు కావాలని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చాక.ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని. బ్యాంకులలో వడ్డీ లేని రుణాలు ఇస్తుందని మహిళలు గ్రూపులలో వడ్డీ లేని రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలా నేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## యు జి డి పనులను పరిశీలించిన డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 24 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ సాయి గణేష్ నగర్‌లో 19లక్ష రూపాయల నిధులతో చేపట్టిన యూజీడీ పనులను పరిశీలించిన డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు నేమూరీ మహేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నాడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరిబాబు కనకరజ్ గౌడ్ నర్సింహ అనందరజ్ రెడ్డి నాయక్ బాలరాజు అనిల్ శ్రీశైలం శ్రీనివాస్ నాయక్ సాగర్ గౌడ్ రము వెంకటేష్ సాయిబాబాశేఖర్ రఘు పాషా రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని ఆచూకీ కనుగొని తల్లి తండ్రులకు అప్పగించిన ఇచ్చోడ పోలీసులు.




బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 24 :-

ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో శివాజీ చౌక్ వద్ద బాలుడు తల్లి తండ్రుల కోసం ఏడ్వడం చూసి స్థానికుల సహకారం తో బాలుని తల్లి తండ్రుల ఆచూకీ కనుగొని సుభాష్ నగర్ కాలనీ కి చెందిన ఆలకుంట రాము దంపతుల కుమారుడని తెలుసుకుని వారికి సమాచారం అందించి బాలుడిని వారి తల్లి తండ్రులకు అప్పగించారు పోలీసులు. ఈ సందర్భంగా ఇచ్చోడ సీఐ అంజమ్మ బాలుని తల్లిదండ్రులతో మాట్లాడుతూ పసి పిల్లల పట్ల చాలా శ్రద్ధ వహించాలని వారిని జాగ్రత్తగా చూసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ.నానక్ సింగ్, కానిస్టేబుల్‌లు నర్సింగ్, విష్ణు వర్ధన్,జయకుమార్, రామచంద్ర తది తరులు ఉన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల గురించి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందించిన అంకెన్ పల్లి గ్రామవాసులు



సదాశివపేట, నవంబర్ 24,(తెలంగాణ పత్రిక )




మన గ్రామ రోడ్డు సమస్యలు మరొక సారి వివరించి మా గ్రామ రోడ్డు గుంతల మయంగా మారి చాలా సంవత్సరాలు అవుతుంది. రోడ్డు మార్గం ద్వారా మా గ్రామ ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు, ఆక్సిడెంట్ జరిగి బైక్ స్కిడ్ అయ్యి, చాలా ప్రమాదాలు జరిగాయి. ప్రభుత్వం నుండి తొందరగా నిధులు మంజూరు చేయించండి. మా గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఎంఆర్ఎఫ్ కంపెనీ, పెన్నారు నుండి ఇప్పటి వరకు సి ఎస్ ఆర్ నిధులు ఎం కూడా రాలేవు. ఎంఆర్ఎఫ్ కంపనికి మా ( అంకెనపల్లి) ధత్తత గ్రామం కాబట్టి కంపెనీ వాళ్ళతో అయినా మాట్లాడి స్పెషల్ ఫండ్ ద్వారా అయినా రోడ్డుకు నిధులు మంజూరు చేపించి, వెడల్పు చేయించి నూతన రోడ్డు మార్గం తొందరగా అయ్యేలా చర్యలు తీసుకోగలరని చెప్పడం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందించి (డి ఇ) డిస్ట్రిక్ట్ ఇంజినీర్ ఆఫీసర్ మరియు ఆర్,బి డిపార్ట్మెంట్,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వాళ్ళతో మాట్లాడి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా అయితే లేదా,అడాప్టెడ్ విలేజ్ కాబట్టి స్పెషల్ ఫండ్ ద్వారా అయినా, మంజూరు చేయాలని అంకెన్ పల్లి గ్రామవాసులు కోరుకున్నారు.

## శ్రీ వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 24 తెలంగాణ పత్రిక

చెంగిచర్ల క్రాంతి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు రాజ్‌కుమార్ వెంకటేష్ ఆహ్వానం మేరకు పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగతుర్తి రవి గారు, పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అత్యంత అవసరం. ఈ దయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా చౌక ధరల్లో నమ్మకమైన వైద్య పరీక్షలు అందించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో రాజ్ కుమార్, వెంకటేష్ రవి సందీప్ శ్రీకాంత్ మరియు స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో నాచారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

– ముఖ్య అతిథి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 24 తెలంగాణ పత్రిక

ఉప్పల్‌లో నాచారం నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఆప్కారి (ఎక్సైజ్)పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎక్సైజ్ ఈఎస్ నవీన్ కుమార్ ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర రమేష్ గౌడ్ కు సిరికొండ మధుసూదనా చారి ఆత్మీయ పరామర్శ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్, 24)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ కు ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి సోమవారం ఆత్మీయంగా పరామర్శిం చారు. ఇటీవల బుర్ర రమేష్ గౌడ్ కు చెందిన హైద్రాబాద్ లోని నివాస గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమైంది. కాగా తన సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న సిరికొండ మధుసూదనా చారి హైద్రాబాద్ లోని సన్ సిటీలో నివాసం ఉంటున్న బుర్ర రమేష్ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇల్లు దగ్ధమైన తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. 3 ల్యాప్ టాప్ లు కాలిపోయిన విషయాన్ని తెలుసుకొని రమేష్ గౌడ్ అబ్బాయికి ల్యాబ్ టాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటానని సిరికొండ మధుసూదనాచారి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బుర్ర రమేష్ గౌడ్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

– కోదాడలో రూ. 5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోదాడ : నవంబర్ 24(తెలంగాణ పత్రిక)





ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం ఆమె పట్టణం లోని సాలార్జంగ్ పేట ఈద్గా అభివృద్ధి, లక్ష్మీపురంలో షాదీ ఖానా నిర్మాణం కొరకు 5 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తోందని, ఇప్పటికే పట్టణంలో సుమారు పది కోట్ల రూపాయల విలువైన భూమిని కేటాయించి, ముస్లింలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు ముస్లింల ను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని, వారి సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడం కాకుండా, చేతల్లో అభివృద్ధి చూపిస్తుందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముస్లిం మైనార్టీ నాయకులు గజమాలల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ జబ్బర్, స్థానిక మాజీ కౌన్సిలర్ మదర్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అహ్మద్ మౌలానా, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కేవీఎన్ ప్రసాద్,మునావర్, ఫయాజ్, షఫీ, షాబుద్దీన్, బాగ్దాద్,ఖాజాన్, శమీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ వాజిద్, సత్య నారాయణ, రావెళ్ల కృష్ణారావు, సైదిబాబు, అలీ భాయ్, నజీర్, బాబా, రహీం ఖలీల్ తదితర ముస్లిం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్డెన్ టెంపుల్ చైర్మన్ సత్య గౌర చంద్రధాసను మర్యాదపూర్వకంగా కలిసిన బుర్ర రమేష్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్,24)



స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మరియు హరే కృష్ణ మూమెంట్ తెలంగాణ చైర్మన్ శ్రీమన్ సత్య గౌర చంద్రధాసును సోమవారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. గీతా జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భగవద్గీత పుస్తకాలను విరివిగా భక్త జనానికి చేర వేయాలని సత్య గౌర చంద్రధాసు బుర్ర రమేష్ గౌడ్ ను కోరారు. భగవద్గీత మానవాళికి ఇలా ఉండాలో జీవిత సత్యాలు నేర్పే గొప్ప గ్రంథమని కొనియాడారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవవలసిన గొప్ప గ్రంథమన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భక్తి భావం పెంచడానికే హరే కృష్ణ మూమెంట్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ నమాగ్రమాత ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకత్వానికి మద్దత్తు ఇవ్వండి

– ముంపు గ్రామాల సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేస్తా

– తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీర్లవంచ సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి

వేములవాడ, నవంబర్ ,24, తెలంగాణ పత్రిక.



వేములవాడ నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు మిడ్ మానేరు కింద ముంపునకు గురయ్యాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ముంపు గ్రామాల బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూనే పది సంవత్సరాలు గడిపి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఆనాడు 18 ఏళ్ల యువతీ యువకులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు, ప్యాకేజీ ఇస్తామని చెప్పి మోసం చేసింది. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ముంపు గ్రామాల సమస్యలను తీరుస్తామని చెప్పి రెండేళ్ల కాలం గడిపింది. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ముప్పు గ్రామాల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక్క అవకాశం ఇస్తే యువనాయకత్వం ఎలా ఉంటుందో, ప్రజల సమస్య పై పోరాటం చేయడానికి వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన చల్ల వైష్ణవి అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగనుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పుట్టి పెరిగిన గ్రామానికి గత ప్రభుత్వాలు ఎలాంటి న్యాయం చేయలేదని, ఎక్కడి సమస్యలు అక్కడే గాలికి వదిలేసారని, తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే సమస్యల వలయంలో ఉన్న చీర్లవంచ గ్రామానికి, ప్రజలకు యువతకు తన వంతు పోరాటం చేస్తానని ఈ సందర్భంగా చెప్పు కొచ్చారు. చీర్లవంచ గ్రామానికి ఇప్పటివరకు చాలా మంది ప్రజలకు కనీసం ఇవ్వాల్సిన ప్లాట్లు ఇవ్వలేదని, 18ఏళ్ల యువతీ యువకులకు ఇవ్వాల్సిన రెండు లక్షల ప్యాకేజీ ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని తెలిపారు. యువనాయకత్వం వస్తే అన్ని సమస్యల పై అవగాహన ఉంటుందని, యువ నాయకత్వానికి ప్రజలు పట్టంకట్టి సమస్యల పై పోరాటం చేపించాలని కోరారు. నేను పుట్టి పెరిగిన చీల్వంచ గ్రామ అభివృద్ధి కోసం సాఫ్ట్వేర్ ఉద్యోగం వదిలి సమస్యల పోరాటానికి సిద్ధమవుతున్నానని పేర్కొన్నారు. తన తండ్రి అయిన చల్ల బాలరాజు చీర్లవంచ గ్రామం కోసం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. పలుమార్లు జిల్లా కలెక్టర్లు, అధికారులకు చీర్లవంచ గ్రామ సమస్యలపై వినతి పత్రాలు అందజేసినప్పటికీ కలెక్టర్లు, అధికారులు మారారే తప్ప తమ గ్రామానికి ఎవరు కూడా న్యాయం చేయలేదని వాపోయారు. ఒక అవకాశం ఇస్తే నా చీర్లవంచ గ్రామానికి, ప్రజలకు సమస్యలు అనేదే లేకుండా చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి తెలిపారు.

## శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయం 24 వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్, నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక )




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్‌లో గల శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో ఈ మంగళవారం రోజున 24వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగు తుందని ఆ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సేవకులు మాట్లాడుతూ 24వ వార్షికోత్సవం సందర్భంగా ఐశ్వర్యం, ఆరోగ్యం, వివాహం, సంతాన ప్రాప్తి, వ్యాపార అభివృద్ధిం చడం కొరకు శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయంలో పూజా కార్యక్రమాలను ఉదయం 10: 30ల నుండి నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అన్నారు. మూడువేల మందికి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరించిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివచ్చి శ్రీ పరంజ్యోతి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి,ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్, డాక్టర్ బాలు,అధ్యాపకులు నవీన్, గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# సురేఖమ్మ..నా కొడుకు నిశ్చితార్థంకు రావాలె!

– మంత్రి కొండా సురేఖను ప్రత్యేకంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:( నవంబర్, 24)



సురేఖమ్మ..నా కొడుకు ఎంగేజ్‌మెంటుకు తప్పక రావాలంటూ..తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం మంత్రి కొండా సురేఖ జూబ్లీహిల్స్ నివాసానాకి తన సతీమణి మల్లు నందినితో వచ్చి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. నవంబర్ 26న హైదరాబాద్ లో జరుగనున్న తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థానికి మంత్రి సురేఖను ఆమె కుటుంబాన్ని స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికిన మంత్రి సురేఖ.. సాంప్రదాయబద్ధంగా ఆహ్వానాన్ని స్వీకరించారు. అనంతరం సురేఖ మనవడు మురళీకృష్ణ పటేల్‌తో, భట్టి విక్రమార్క కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు.

# ప్రజావాణిలో ఆర్జీదారులు సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**- మొత్తం 249 అర్జీల స్వీకరణ..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 24:**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి ప్రజావాణి లో అంద చేసిన అర్జీలను సత్వరమే అధికారులు స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదివన్ పలని, జి.ముకుంద రెడ్డి, డిఆర్ఓ ఈ వెంకటాచారిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పై ప్రజలు అందజేసిన ఆర్జీలను జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు శాఖల వారీ గా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.అలాగే ఆర్జీదారులు ఒకే సమస్య పై పదే పదే రాకుండా చూడాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని, విన్నపాలను వెంటనే



పరిష్కరించి, ప్రజావాణి పట్ల దరఖాస్తుదారులకు నమ్మకం కల్పించాలన్నారు. వికలాంగులు, వయో వృద్ధులు వాట్సాప్ నెంబరు ద్వారా వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సి.ఎం ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతి పై ఆమె సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న ఆర్జీల పై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అలాగే జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణం గా పరిశీలించి, అవరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి లో హౌసింగ్ శాఖ 162, (2 బి హెచ్ కె - 23,



ఇందిరమ్మ ఇండ్లు 139), పెన్షన్స్ 21, రెవెన్యూ 29, ఇతర శాఖలు 37 కలిపి మొత్తం 249 అర్జీలు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి.డి.అశోక్ చక్రవర్తి, హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్డిఓలు రామకృష్ణ, సాయిరాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడి రమేష్, దివ్యాంగ శాఖ ఎడి రాజేందర్, ఎస్సీ,ఎస్టీ, బీసి,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ప్రవీణ్,ఆశన్న, ఇలియాస్, కోటాజీ, జి.ఎం ఇండ్రస్ట్రీస్ పవన్ కుమార్, కలెక్టరేట్ ఇంచార్జ్ ఎ.ఓ విజయ లక్ష్మీ, జిల్లా సర్వే అధికారి శ్రీరామ్, వివిధ శాఖలజిల్లా అధికారులు,ఆర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్"

**- విద్యార్థులు కలలుకని వాటిని సహకారం చేసుకోవాలి**

**సదాశివనగర్, నవంబర్24(తెలంగాణ పత్రిక):**

జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమం సదాశివనగర్ మండలం కేంద్రం పద్మాజీవాడి గ్రామ స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు,కామారెడ్డి జిల్లా కలెక్టర్ సాంగ్వన్ హాజరై సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించారు.జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి,ఎగ్జిబిట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వివరాలను విద్యార్థులు,గైడ్ టీచర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు.. భవిష్యత్‌లో అనేక ఆవిష్కరణలు చేయాలన్నారు.జిల్లా నుంచి జాతీయస్థాయికి




ఎగ్జిబిట్లను పంపలని పేర్కొన్నారు.తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లిన రాణించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు.సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో మార్పులు వస్తున్నాయని,వాటిని అందిపుచ్చుకొని రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశలోనే మెదడుకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు.జిల్లా స్థాయి ప్రదర్శన ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలంలో నిర్వహించడం ఎంతో హర్షదాయకం అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత కలలు కని వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు,జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి,తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ సంతోష్ కుమార్,మండల విద్యాధికారి యోసేఫ్, స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వీరభద్రప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి,సిడిసి చైర్మన్ ఇర్షాద్,ఏఎంసి చైర్మన్ సంగ్యనాయక్,సహకార సంఘం అధ్యక్షులు గంగాధర్,సదాశివరెడ్డి,ప్రభాకర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వివిధ మండలాల మండల విద్యాధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జల శక్తి జల్ అభియాన్ లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సెక్రటరీ

**పినపాక, నవంబర్ 24(తెలంగాణ పత్రిక)**

జల శక్తి జల్ అభియాన్ లో పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీకి గౌరవం దక్కింది. జల శక్తి జల్ అభియాన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరచినందుకు జానంపేట గ్రామ పంచాయతీ సెక్రటరీ షేక్ కాజా హుస్సేన్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ హుస్సేన్‌కు జానంపేట గ్రామ పంచాయతీ ప్రజలు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ సెక్రటరీగా తన విధి నిర్వహణలో ఎంపీఓ వెంకటేశ్వరరావు అందించిన సలహాలు, సూచనలు ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. గిరిజన గ్రామాల్లో సైతం తాగునీరు అందించడానికి ఎంపీవో, తన సహచర సెక్రటరీలు పడిన కృషిని మర్చిపోలేనన్నారు .జల శక్తి అభియాన్ అనేది భారతదేశంలో నీటి సంరక్షణ, నిర్వహణను ప్రోత్సహిం చడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక మిషన్-మోడ్ ప్రచారం అని తెలిపారు. నీటి కొరత ఉన్న జిల్లాల్లో నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, నీటి పునర్వినియోగం మరియు వాటర్‌షెడ్ అభివృద్ధి వంటి ఐదు ముఖ్యమైన అంశాల పై దృష్టి సారిస్తుందని తెలిపారు. 2019లో ప్రారంభమైన ఈ




ప్రచారంలో పౌరుల భాగస్వామ్యం కీలకంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏజ రమేష్ కే బ్రహ్మ చారి

**పినపాక,, నవంబర్ 24(తెలంగాణ పత్రిక)**

సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం 4వ జిల్లా మహాసభలు 23 24 తేదీలలో కామ్రేడ్ కూకట్ల శంకర్ నగర్ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో రెండు రోజులు ఘనంగా జరిగాయి రెండో రోజు సోమవారం మహాసభ ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ కమిటీలు అధ్యక్షులుగా కే బ్రహ్మ చారి కార్యదర్శిగా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరితోపాటు ఉపాధ్యక్షులుగా జీలకర్ర పద్మ పిట్టల అర్జున్ గద్దల శ్రీనివాస్ రావు ఎస్ ఏ నబి దొడ్డ రవికుమార్ బి వెంకట రాజు ఈసా వెంకటమ్మ సహాయ కార్యదర్శిగా కే సత్య జి ధనలక్ష్మి భూక్య




రమేష్ విజయగిరి శ్రీనివాస్ వజ్జా సుశీల బండారు శరత్ రాజేష్ లు ఎన్నుకున్నారు జిల్లా కమిటీ 45 మందితో మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కే




బ్రహ్మచారి ఏ జే రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29చట్టాలను రద్దుచేసి నాలుగో కోడులను ప్రవేశపెట్టిందన్నారు వెనక్కి తగ్గేవరకు అలుపెరుగని పోరాటం నిర్వహిస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్‌కు ఘన సన్మానం

**- శాలువాతో సత్కరిస్తున్న దబ్బేట రమేష్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 24)**

ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బట్టు కర్ణాకర్ ను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట రమేష్ సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దబ్బేట రమేష్ మాట్లాడారు. ఎన్ ఎస్ యు ఐ నుండి విద్యార్థి దశలో కీలకంగా పనిచేస్తూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిని గుర్తించిన అధిష్టానం ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బట్టు కర్ణాకర్ ఇకముందు మరెన్నో ఉన్నతమైన పదవులను చేపట్టి..ప్రజల ఆశీస్సులతో..దేవుని దీవెనలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ పార్వతీ-పరమేశ్వరుల దయతో ప్రజా సేవ చేసే బలం బట్టు కర్ణాకర్ కు కలిగించాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి



మండల నాయకులు బండారి రాజు, పర్లపల్లి మాజీ సర్పంచ్ దొమ్మాటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో బోరు మోటర్ ను మరమ్మత్ చేయించిన కేతావత్ రవికుమార్



**తెలంగాణ పత్రిక**

బోరు మోటార్‌కు మరమ్మత్తులు చారకొండ మండలంలోని కమల్ పూర్ పంచాయతీ పరిధిలో నూకల చింతవాడిక తండా లో సింగిల్ ఫేస్ బోరు మోటరు చెడిపోయింది. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కేతావత్ రవికుమార్ తన సొంత ఖర్చులతో బోరు మోటర్ ను మరమ్మత్తులు చేసి, తాగునీటి సమస్య పరిష్కరించారు. అదేవిధంగా తండాలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. తమ తాండ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తండవాసులు పాల్గొన్నారు.

## మత్తు పానీయాలను అరికట్టి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలి

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**హయత్ నగర్ నవంబర్ 24 (తెలంగాణ పత్రిక ):-**

మత్తు పానీయాలను అరికట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలి అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు. సోమవారం హయత్ నగర్‌లో పెద్దఅంబర్ పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను అధికారులతో కలిసి ప్రారంభించారు. నిషేధిత మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలని అధికారులకు ఆదేశించారు. బెల్టు షాపుల నిర్వహణను అరికట్టాలని తెలిపారు. గంజాయి డ్రగ్స్ వినియోగం పై ఉక్కు పాదం మోపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ దశరథ, సూపరెండెంట్ ఉజ్వలారెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ ఛైర్మన్ భాస్కర చారి తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయానికి రూ.1.16 లక్షలు విరాళం




**తెలంగాణ పత్రిక**

చారకొండ మండలంలోని జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు రూ.1.16లక్షలు (1లక్ష 16వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రావును శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నృపాల్ నాయక్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్, మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ వెంకట య్య, కిరణం షాపు వెంకటయ్య, లైన్ మెన్లు వెంకటయ్య, శ్రీనివాసులు ఆర్టీసీ సైదులు, రమేష్, పరుశురాం, నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్డుకు మరమ్మతులు

**- జెసిబీతో మట్టిరోడుకు మరమ్మతులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**



**తెలంగాణ పత్రిక చారకొండ:-**

మండలంలోని శిరసనగండ్ల నుంచి మాడుగుల మండలం అందుగుల గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డుకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కళ్ళు సురేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి జెసిబితో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ. 2లక్షల, 40 వేలు మంజూరు కావడంతో శిరసనగండ్ల నుంచి అందుగుల వరకు మట్టి రోడ్డుకు మట్టి పోయించి మరమ్మతులు చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో శిరసనగండ్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేపడుతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల కృష్ణయ్య, బత్తిని సిద్ధార్థ రెడ్డి,చలపతి రెడ్డి, అందుగుల యాదయ్య, గార్లపాటి రవి, ఎన్నమల్ల చెన్నయ్య, రామస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం



ములకలపల్లి నవంబర్ 24 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండలంలోని ములకలపల్లి, పూసుగూడెం, జగన్నాధ పురం రైతు వేదికల్లో 25.11.2025 మంగళవారం నాడు ఉదయం 9.30 గంటలకి జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ (NFSNM) లో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాసంగిలో రైతులకు రాయితీ పై వరి విత్తనాలు అందచేసే కార్యక్రమం ప్రారంభించాపోతున్నారు. కావున రైతులు అందరూ రైతు నేస్తం కార్యక్రమానికి హాజరు కాగలరని ఏఓ అరుణ్ బాబు పత్రిక ప్రకటన లో తెలిపారు.

## పోషకాహారం, బరువు నియంత్రణ ప్రసవానికి ముందు ముఖ్యం: డాక్టర్ దుర్గాభవాని



పినపాక, నవంబర్ 24(తెలంగాణ పత్రిక)

పోషకాహారం, బరువు నియంత్రణ, మానసిక ఆరోగ్యం, ప్రసవానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గర్భిణీలకు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గ భవాని అవగాహన కల్పించారు. సోమవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గలతో గూడెం సబ్ సెంటర్లో ఏఎన్సి క్లినిక్ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత బరువు పెరగడం, మానసికంగా ప్రశాంతంగా ఉండటం ముఖ్యం అని తెలిపారు. ఉమ్మనీరు పోవడం, శిశువు కదలిక తగ్గడం వంటి ప్రమాద సంకేతాలను గమనించి వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా తల్లి, బిడ్డల ఆరోగ్యానికి కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## కవ్వాల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



జన్నారం మండల ప్రతినిధి నవంబర్24(తెలంగాణ పత్రిక)

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండలం హాస్టల్ తండా గ్రామంలోని డ్వాక్రా మహిళలకు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుమ్రం సౌజన్య, కాంగ్రెస్ నాయకులు మాలావత్ రమేష్ నాయక్, బండారి పోశెట్టి, బాదావత్ శ్రీకాంత్, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



ములకలపల్లి నవంబర్ 24 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండలంలోని చాపరాల పల్లి గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మహిళలకు చీరలను పంపిణీ చేసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు జగదీష్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళలు, విఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కష్టం వచ్చినా మీ ఇంటి బిడ్డగా ముందుంటా

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- అనసూర్యమ్మ కి నివాళి అర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





పినపాక,నవంబర్ 24(తెలంగాణ పత్రిక)

పినపాక మండలం దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం నివాసి అయిన యగమాటి అనసూర్యమ్మ (86) ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 6గంటలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం లో మృతురాలు ఇంటికి వెళ్లి వారి కుమారులైన యగమాటి నారాయణ రెడ్డి, యగమాటి వెంకట్ రెడ్డి,యగమాటి సోమిరెడ్డి లను పరామర్శించారు.ఏ కష్టం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని,అన్నివేళల అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం రెడ్డిగూడెం గ్రామస్తులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. రెడ్డిగూడెం గ్రామానికి మొట్ట మొదటిగా మంచినీటి సౌకర్యం కోసం బావిని మంజూరు చేసింది మీరేనని (ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ),అప్పటినుండి ఇప్పటివరకు కూడా రెడ్డిగూడెం గ్రామానికి మంచి నీరు సమృద్ధిగా లభిస్తుందని గ్రామస్తులు గతాన్ని గుర్తుచేసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ,కొర్స బాలకృష్ణ గారు, పేరం వెంకటేశ్వర్లు , దాట్ల రాజేష్ రాజు, సురేష్ రాజు గారు, దుగినేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు యగమాటి సాగర్ రెడ్డి, సుంకరి రమణయ్య, కేశర్జున్ రావు, చంద్రమౌళి, పూజారి నవీన్,బరపాటి శివాజీ,బిళ్ళం సాంబశివరావు ,కేత ప్రసాద్,సున్నం హనుమంత రావు గారు, రెడ్డిగూడెం గ్రామస్తులైన నేవూరి యాదిరెడ్డి,అండెం బుచ్చిరెడ్డి, యగమాటి రాజేంద్ర ప్రభాకర్ రెడ్డి, జమ్ముల రవీందర్ రెడ్డి, అండెం విజయకుమార్ రెడ్డి,జమ్ముల రంగారెడ్డి, జమ్ముల సత్తిరెడ్డి, అండెం కృష్టరెడ్డి,నేవూరి కర్ణాకర్ రెడ్డి, రామారావు, అండెం నర్సిరెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, వడ్లకొండ సోమిరెడ్డి, నాగిరెడ్డి, బోరెడ్డి ప్రతాపరెడ్డి, రామూర్తి, సాలయ్య, సోమనర్సయ్య, తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ బాగా ఎత్తులో నూతన మద్యం దుకాణాన్ని అనుమతిని నిరసిస్తూ ధర్నా






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 24 తెలంగాణ పత్రిక

ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ లో కొత్తగా ప్రారంభింపదలచిన మద్యం దుకాణానికి వ్యతిరేకంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య మద్దతు దారులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి పూర్వపు రైతు సంఘం నాయకులు మేకల శివారెడ్డి సల్ల రాజి రెడ్డి ఐ ఫోకస్ ముఖ్యగురువులు వాసుదేవ శర్మ అదేవిధంగా అఖిలపక్షం నాయకులు వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో మహిళలు కాలనీలోని కుటుంబసభ్యులు పాల్గొని భగాయత్ వాసులు చేస్తున్న పోరాటానికి అండగా మద్యం దుకాణానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేయటం జరిగింది.

## పోలీస్ వాహనాల డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఎస్పీ రోహిత్ రాజు





కొత్తగూడెం ఆర్ సి, నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి మండల కేంద్రంలోని, హేమచంద్రపురం,హెడ్ క్వార్టర్స్ నందు పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లు మరియు ఇతర అధికారుల వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు.దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు,డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు.ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు.పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని, సూచించారు. అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు.విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూమి వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

- కత్తులతో దాడి యుద్ధ వాతావరణం లో ఇద్దరికీ గాయాలు







అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 24, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం, నారవారిగూడెం గ్రామంలో ఓ ఐదు ఎకరాల పొలంను శ్రీహరి అనే వ్యక్తి వద్ద నారావారి గూడెం గ్రామానికి చెందిన మంగా వెంకటేశ్వర్లు, మంగ గణేషులు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమిలో అరటి తోట వేశారు. ఈ భూమి తనదేనంటూ ఇదే గ్రామానికి చెందిన గేదెల విష్ణు కుటుంబం తమ వద్ద ఉన్న ఆధారాలు చూపిస్తున్నారు. రెండు వర్గాల మధ్య పొలం మాదంటే మాదని ఘర్షణ పడుతూ పోలీసుల ను ఆశ్రయించారు మూడు నెలలుగా వీరు పంచాయతీ కొలిక్కి రాలేదు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్న తర్వాత గేదెల విష్ణు తన కుమారుడు గేదెల సురేష్ అరటి తోటను నరికి వేశారని మంగా వెంకటేశ్వర్లు, గణేష్ ఆరోపిస్తూ చేను వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ముందుగానే పొలంలో ఉన్న గేదెల విష్ణు కుటుంబ సభ్యులతో మాట్లాడే క్రమంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో కరలతో కొట్టుకొని గొడవ తారాస్థాయికి చేరడంతో గేదెల విష్ణు మనవడు గేదెల వినయ్ కత్తితో మంగా వెంకటేశ్వర్లు మంగ వెంకటేష్ పై దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో ఇద్దరు కుప్ప కూలి పోయిన ఇద్దరినీ హుటాహుటిన అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో ఇద్దరినీ ఖమ్మం తరలిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

గుండాల నవంబర్ 24 తెలంగాణ పత్రిక.

కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన 100 కుటుంబాలు పిఎస్ఆర్– పివిఆర్ యువసేన గుండాల మండల కాంగ్రెస్ పార్టీ కో –ఆర్డినేటర్ ఎస్.కె ఖదీర్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికాల కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని తెలిపారు. గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు వంకుడోత్ బీకోజీ



ఆధ్వర్యంలో పలు కుటుంబాలు మరియు మాజీ ఉప సర్పంచ్ దారవత్ ఆల్య బీఆర్ఎస్ పార్టీ గారి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు అలాగే పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ నరేందర్, నూనావత్ నరసింహ (నూడెమోక్రసీ మండల నాయకులు), దారవత్ మోహన్ ( సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ), జాటోత్ రవి ( ఎండి), సువర్ణపాక కిషన్ ( తుడుందెబ్బ జిల్లా సహాయక కార్యదర్శి ), తిర్రి సుగుణ (టిఆర్ఎస్), జాటోత్ గణేష్ (మాస్ లైన్ ), ముద్దంగుల వెంకన్న ( ఎండి), వంకుడోత్ రాంచంద్రు ఇలా మొత్తం గా 100 కుటుంబాలు. పెద్దఎత్తున నాయకులకు కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యేపాయం. ఈ కార్యక్రమంలో మండల ఏఎంసీ డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, పొంబోయిన ముత్తయ్య గారు, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ గారు, ఎస్.కె వాజిద్ గారు, పి రాజేష్, చంద్రశేఖర్, రవి, రాజేష్ శంకర్, గణేష్, బొబ్బిలి పవన్ కళ్యాణ్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 24

మేడిపల్లి,భీమారం మండల మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మేడిపల్లిమండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్స్, భీమారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం 11 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడాతు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు.అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నాసి రకం నాణ్యత లేని చీరలను పంపిణీ చేసిందని తెలిపారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజల అండగా ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు. ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చాయని తెలిపారు. ఇందిరా గాంధీ దేశంలో పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేసింది అన్నారు..ఇండియా అంటే ఇందిరా గ పరిపాలన చేశారని అన్నారు..వారు గరీబీ హటావో,కూడు గూడు గుడ్డ,పోడు భూములకు పట్టాలు ఇవ్వడం,రాజ్య భరణం,బ్యాంకుల జాతీయ కరణ,ఇందిరమ్మ ఇండ్లు వంటి పేద వారికి అండగా





ఉన్నారని తెలిపారు. పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలో అమెరికా అధ్యక్షుడు చెప్పిన మాట కూడా వినకుండా యుద్ధం చేసి విజయం సాధించారని అన్నారు ఇందిరమ్మ తన చివరి శ్వాస వరకు దేశం కోసం పోరాటం చేసిందని అన్నారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ఇప్పటి వరకు ఉచిత బస్సు ద్వారా సుమారు 270 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేశామని వివరించారు.

**రైతుల అభ్యున్నతికి పెద్ద పీట**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఇప్పటి వరకు సుమారు 1 లక్ష 2 వేల కోట్లు రైతులకు కేటాయించాం అన్నారు..దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు..సన్నం వడ్లకు 500 బోనస్ ఇస్తామని అన్నారు. గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కెసిఆర్ 10 ఏళ్ళల్లో 8 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని విమర్శించారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి ప్రజా సంక్షేమం ఎక్కడ ఆపడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదన్నారు. మేం 1 లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినం అని గొప్పగా గత ప్రభుత్వంలో చెప్పుకున్నారని కానీ అది గత వర్షంలో కూలిపోయిందని అన్నారు. ఒక్క చుక్క కాళేశ్వరం నీళ్లు వాడకుండా రెండు పంటలు పండించమని తెలిపారు..సిరిసిల్ల నేతన్నలకు 320 కోట్లు కేటీఆర్ బకాయిపెడితే ప్రజా ప్రభుత్వంలో అవి వారికి చెల్లించడం జరిగిందన్నారు.

**ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల అభ్యున్నతికి కృషి**

మేడిపల్లి, భీమారం మండల పరిధిలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.. మేడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం 30 మంది లబ్ధిదారులకు స్వశక్తి సంఘం,బ్యాంకు లింకేజ్ ద్వారా 38 లక్షలు,భీమారం మండలంలో 30 మంది లబ్ధిదారులకు 54 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు..36 లక్షలతో మేడిపల్లి మండల సమాఖ్యకు ఆర్టీసీ బస్సు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని 468 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ ద్వారా 40 కోట్ల 45 లక్షల రుణాలు మంజూరు చేసి జిల్లాలో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు..శ్రీనిధి ద్వారా 397 మహిళా స్వశక్తి సంఘాలకు 3 కోట్లు 41 లక్షల రుణాలు మంజూరు చేశామని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని విప్ పేర్కొన్నారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చినట్లుగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడాలని విప్ సూచించారు..

# పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**– ఘనంగా ఎదులపురం మున్సిపాలిటీలో మహిళలతో సందడి**

(తెలంగాణ పత్రిక నవంబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

టెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఎదులపురం మున్సి పాలిటీ పరిధిలోని TCV రెడ్డి ఫంక్షనల్ హాల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ



వేడుకకు ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ (చిన్నబాస్) తుంబూరు దయాకర్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామ కృష్ణ గారు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు గారు, అజ్మీరా అశోక్ నాయక్ గారు. మొదలైన నేతలు హాజరయ్యారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా కార్యక్రమానికి విచ్చేసిన మహిళా సోదరీమణులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ నేతలు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అలాగే పెద్దసంఖ్యలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ మండల గ్రంథాలయాన్ని సందర్శించి రికార్డ్స్ తనికి తనిఖీ

**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్, పసుపులేటి వీరబాబు**

తెలంగాణ పత్రిక నవంబర్ 24



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని,నూతన భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలం చంద్రుగొండ ఎమ్మార్వో ని కలవటం జరిగినది. ఎమ్మార్వో స్పందించి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ తో ఫోన్ లో మాట్లాడగా, ఎమ్మెల్యే నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం ఏర్పాటు చేయాలని కోరారు..స్పందించిన ఎమ్మార్వో ప్రభుత్వ స్థలం కేటాయిస్తాం అని. తెలియ చేశారు.అప్పటివరకు కాళిగా ఉన్న ప్రభుత్వ భవనం కోరగా ఎమ్మార్వో, చైర్మన్ కి రెవిన్యూ సిబ్బంది..కొన్ని భవనాలనుపరిశీలించారు.ప్రస్తుతం పత్రిక విభాగాన్ని పంచాయితీ ఆవరణలో నడపవలసిందిగా చైర్మన్,లైబ్రేరియన్ ఆదేశించారు. చైర్మన్ గారు పాత పి హెచ్ సి భవన స్థలాన్ని పరిశీలించి, శాసనసభ్యులు కి తెలియ చేయగా తొందరలోనే ఆ స్థలాన్ని గ్రంధాలయ నూతన భవన నిర్మాణానికి మార్గదర్శకాలు రూపొందిస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, రెవిన్యూ సిబ్బంది ,పత్రిక విలేకరులు నగర వాసులు,లైబ్రేరియన్ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరల పంపిణీ

**– ఎమ్మెల్యే జారె చీరల పంపిణీ తో గ్రామాల్లో పండగ వాతావరణం**

**– ఏకరూప చీరల పంపిణీ సమానత్వానికి ప్రతీక**

**– ఇందిరమ్మ చీరల పంపిణీ లో కాంగ్రెస్ నాయకుడు రాజేష్**



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 24, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, జగన్నాధపురం పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీని పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందించడం అశ్వారావుపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇందిరమ్మ చీరల పంపిణీతో పండగ వాతావరణం నెలకొన్నదని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా సోదరీమణుల కుటుంబ సభ్యులు అన్నదమ్ములు ఇచ్చే సారె తో సమానమని వారు వాపోయారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వి ఒ షఫియా గ్రామస్తులు షేక్ జలీల్ డ్వాక్రా మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లి గ్రామ పలు సమస్యలపై కేంద్ర మంత్రి ని కలిసిన బిజెపి నాయకులు..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 24 ( తెలంగాణ పత్రిక).



జమ్మికుంటలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి గ్రామంలోని పలు సమస్యలపై మల్లారెడ్డిపల్లి గ్రామానికి బిజెపి నాయకులు, మండల బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అంద జేశారు. అనంతరం వారు మాట్లాడు తూ. చల్లూరు నుండి మల్లారెడ్డిపల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు,ఊరిలో సిసి రోడ్లు. చల్లూర్ హైస్కూల్ కి బస్సు లేక పిల్లలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని, రోడ్డు బాగోలేదని. ఎంపీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,93 బీజేపీ బూత్ అధ్యక్షులు కర్రె నాని,94 బిజెపి బూత్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్,94 బూత్ కార్యదర్శి అర్షం శ్రీనివాస్, నరసింహారాజు, పుప్పాల రఘు, గొడుగు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**– క్షతగాత్రులను ఆసుపత్రి కి తరలింపు**



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 24

అశ్వరావుపేట నియోజకవర్గం లో దమ్మపేట మండలం, ముష్టిబండ గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ని టాటా ఏస్ వ్యాన్ ఢీకొట్టడం వలన టాటా ఏస్ వాహనం రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాల్ని ఢీ కొనడం వల్ల ఇద్దరు వ్యక్తులకు కాళ్లు చేతులు విరిగిపోయాయి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. టాటా ఏస్ వాహనం కరెంట్ స్తంభాలన్నీ ఢీకొనడం వల్ల అక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఆర్టీసీ బస్సులో ప్యాసింజర్స్ లేకపోవటం వల్ల ఎటువంటి ప్రాణం నష్ట జరగలేదు. హైవే అవటం వలన ట్రాఫిక్ కూడా నిలిచిపోయింది. ప్రమాదానికి కారణం టాటా ఏస్ డ్రైవర్ నిర్లక్ష్యం అని అక్కడున్న గ్రామస్తులు వాపోయారు.

## నాదర్‌గుల్‌లో 250 ఎకరాల భూమి ఆక్రమణ ఉద్రిక్తం

**– దళిత రైతులపై కేసులు పోలీసుల వైఖరి పై కలెక్టర్‌కు ఫిర్యాదు**



రంగారెడ్డి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక ):-

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 197లో ఉన్న 250 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించే యత్నాలు జరుగుతున్నాయంటూ,ఆ భూమిపై దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న దళిత రైతులు జిల్లా కలెక్టర్‌కి సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న తమ భూమిని కొందరు వ్యక్తులు నకిలీ ఎన్‌ఓసీలు,జీపీఏలు ఆధారంగా 1990 లోనే పత్రాలపైనే ప్లాట్లుగా చూపించి అమ్మే ప్రయత్నం చేసినట్లు తెలిపారు.ఆ అక్రమాలు బయటపడడంతో ఈ సర్వే నంబర్‌ను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చినట్లు వారు పేర్కొన్నారు.ఇటీవల డబ్ల్యూ.పి నెంబర్ 22947/2009 పై హైకోర్టు ఇచ్చిన తీర్పును తమకు హక్కులుగా చూపించుకుంటూ కొందరు వ్యక్తులు భూమిలోకి ప్రవేశించి కడీలు నాటి గోడలు కడుతున్నారని రైతులు తెలిపారు.తీర్పులో కొనుగోలుదారులకు హక్కులు ఇచ్చినట్లు ఎక్కడా లేకపోయినా,దాన్ని తప్పుగా వాడుకుంటు న్నారని వారు అన్నారు.అక్రమాలను అడ్డుకోవడానికి వెళ్లిన రైతులపై మీర్‌పేట్ పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.తమను భూమిలోకి వెళ్లనీయకుండా బెదిరిస్తున్నారని ఆరోపించారు.రైతులు జిల్లా కోర్టులో దావా వేసినా,రెవెన్యూ రికార్డుల్లో మార్పులు కారణంగా కేసు ముందుకు సాగడం లేదని పేర్కొన్నారు.హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని,పోలీసులను నియంత్రించాలని ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌ను కోరారు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**– ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.**



రంగారెడ్డి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక ):-

ఐటిడిఎ గిరిజన మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి. చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (16) దరఖాస్తులు .జె.వసంత రావు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారంకి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో.డి.జేనర్దన్ డిప్యూటి డైరెక్టర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం, రాజ్ కుమార్ పరిపాలన అధికారి ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం,సురేష్ బాబు ఎస్.వో.(వో.డి) ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం.అనిల్ కుమార్ డిప్యూటి తహసిల్దార్ (ఎస్.డి.సి) ఐ.టి.డి.ఎ ఏటూర్ నాగారం.. ఆర్.మహేందర్ ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటి డి.ఎం.హెచ్.వో.ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం. కొమురం ప్రభాకర్ పేసా కో-ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం ఆలెం కిషోర్ జియాలజిస్ట్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం .జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టి ఐ ఏటూరునాగారం, మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## నాణ్యమైన చీరలు అందిస్తున్నాము: ఎమ్మెల్యే మదన్ మోహన్



సదాశివనగర్, నవంబర్24(తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.సిరిసిల్ల నేతన్నలతో నేయించిన అద్భు తమైన డిజన్లతో కూడిన నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుందని అన్నారు.సదాశివనగర్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.గతంలో మాదిరిగా కాకుండా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులు

**– పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్న, బీసీ ముద్దుబిడ్డ, మన దేవి ప్రసన్న**

**– శాలువాతో ఘనంగా సన్మానించిన, కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు, రాయల శాంతయ్య**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ,కాంగ్రెస్ అధిష్టానం భద్రాద్రి కొత్తగూడెం డిసీసీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న ను నియమించడం ఆనందం వ్యక్తం చేసిన కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు, రాయల శాంతయ్య మాట్లాడుతూ,డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న శాంతయ్య, ఆధ్వర్యంలో కొత్తగూడెం టౌన్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధేయత, సీనియారిటీ కలబోతే ప్రామాణికంగా భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలికి డీసీసీ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఆమెకు ఈ పదవి ఇచ్చినందుకు,సీఎం గా,, శ్రీ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు గా,, శ్రీ మహేష్ కుమార్ గౌడ్, రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి వర్యులు గౌ శ్రీ పొంగులేటి. శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్య వాదాలు తెలిపారు. కొంచం ఆలస్యమైన కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో పదవులు వస్తాయని, ఇందుకు నిదర్శనం గతంలో గ్రంథాలయ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు కు, నేడు డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్నకు పదవులు దక్కడమేనన్నారు. పార్టీ నమ్మకంతో వీరికి పదవులు కట్టబెట్టిందని పేర్కొన్నా రు. పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీని క్షేత్రస్థాయి లో బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ నూతన ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో కొత్తగూడెం బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య, కొత్తగూడెం టౌన్ ఓబీసీ అధ్యక్షులు, పల్లపు వెంకటేశ్వర్లు,. లక్ష్మీదేవి పెల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో అక్రమ కట్టడాలను వెంటనే తొలిగించాలి

**– అక్రమంగా కట్టడాలు కడితే కఠిన చర్యలు**

తెలంగాణ పత్రిక మొగుడంపల్లి మండల పత్రిక ప్రతినిధి, నవంబర్ 24,



జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం గౌసాబాద్ గ్రామంలోని ముస్లింల యొక్క స్మశాన వాటిక స్థలం లో అక్రమంగా కొంతమంది గ్రామస్థులు అక్రమ కట్టడాలు చేసుకొని, ఇంకొందరు అక్రమంగా స్థలాలు కబ్జా చేసుకోవడం జరిగింది. కావున ముస్లిం మతల పెద్దలు మరియు గ్రామంలోని పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామం యొక్క కార్యదర్శి అయిన జి. ప్రవీణ్ కుమార్ గారికి ఒక వినతి పత్రాన్ని అందచేశారు. తదనంతరం గ్రామంలోని ముస్లిం సోదరులు మాట్లాడుతూ మా యొక్క వినతి పత్రాన్ని పరిశీలించి అక్రమా కట్టడాలను వెంటనే నిలిపివేసి మా యొక్క స్మశాన వాటిక స్థలాన్ని వెంటనే మాకు ఇప్పించగలరని ముస్లిం మత పెద్ద మరియు ముస్లిం సోదరులు,మండలం లోని రెవెన్యూ అధికారులతో విజ్ఞప్తి చేశారు. మరియు అనంతరం సెక్రెటరీ సమక్షంలో మరియు గ్రామంలోని పెద్దలు గౌసొద్దీన్ షేక్, ఎం.డి మౌలానా, ఎం.డి పాషా మియా మరియు పి. బ్రాహ్మ నంద్ రెడ్డి గారు,ఎం. వెంకట్ రెడ్డి గారు, మఠం రాజేందర్ రెడ్డి స్వామి గారు, జి. సిద్దప్ప గారు తదితరుల సమక్షంలో గ్రామ కార్యదర్శి అయిన పి. ప్రవీణ్ కుమార్ గారు వెంటనే పరిశీలించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారికీ వెంటనే నోటీసులు ఇచ్చి అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లను వెంటనే తొలించుకోవాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకొంటారు అని అయన నోటీసులా ద్వారా అయన తెలియ చేసారు.

# ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ

ఏటూరునాగారం(ములుగు) నవంబర్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:



అంబేద్కర్ భవన్ హనుమకొండలో ప్రభుత్వ ఉద్యోగుల మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేన్ ముజీబ్ అధ్యక్షతన జరగబోయే సమావేశానికి అందరూ ఉద్యోగులు తప్పనిసరిగా హాజరై సభను విజవంతం చెయ్యాలని ఈ రోజు జిల్లా భవన్ ములుగులో అన్ని డిపార్ట్మెంట్ శాఖల ఉద్యోగులు మరియు పెన్షనర్సు ఉద్యోగులు జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు పోలురాజు సమక్షంలొ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వచ్చిన అమ్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ ఈ కార్యక్రమంలొ ఉద్యోగుల సమస్యల సాధన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చెయ్యడము జరిగినది ఈ సందర్భంగా ఉద్యోగుల యొక్క సమస్యలు చాలా కాలము నుండి పెండింగ్ ఉన్న వాటిలో ముఖ్యముగా 2023 నుండి పీఆర్సీ 5 డీఏ లు పెండింగ్ ఈ ఎహెచ్ యెస్ అమలు చేయక పోవడం, సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ని అమలు పర్చకపోవడం పంచాయతీ కార్యదర్శుల, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మరియు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు మొదలగునవి ఏన్నో సమస్యలు ప్రభుత్వం పరిష్కరించక పోవడము వలన ఈరోజు ఉద్యోగులు అందరూ కలిసి సమస్యలను సాధించు కొనుటకు పోరాటాల స్ఫూర్తి తో ఉద్యోగుల సమస్యల సాధన సభను తేదీ 28శుక్రవారం రోజున అంబేద్కర్ భవన్ హనుమకొండలో ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వరంగల్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, రాష్ట్ర భాద్యులు రాము నాయక్, బింగి సురేష్, లక్ష్మిప్రసాద్, పుల్లూరు వేణుగోపాల్, ,అసోసి యేటు అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రదీప్, సరిత, సునీత ముఖీన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య లాల్ నాయక్ సాదిక్, శ్రీవాణి, జయసింత గుగులోతు రమేష్, మొదలగువారు ఉన్నారు.

# కబ్జాలకు గురవుతున్న భూమిని కాపాడి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి






**– జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద కంజర్ల ఇళ్ల స్థలాల సాధన కమిటీ ధర్నా**

పటాన్‌చెరు నియోజకవర్గం నవంబర్ 24 తెలంగాణ పత్రిక

ఇంద్రేశం మున్సిపాలిటీ పెద్దకంజర్ల గ్రామంలో ప్రభుత్వ భూములు క్రమంగా కబ్జాలకు గురవుతు న్నాయని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న వాగ్దానం అమలు కావడంలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజ్, కార్యదర్శివర్గ సభ్యుడు మాణిక్యం తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం పెద్దకంజర్ల ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. జయరాజ్, మాణిక్యం మాట్లాడుతూ సర్వే నంబర్లు 120, 121, 125లలో గత ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం భూసేకరణ చేపట్టి, ఎకరాకు రూ.15 లక్షలు 70 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించినా, ఇంకా అనేక మంది రైతులకు పరిహారం అందలేదని చెప్పారు. గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో జిల్లా కలెక్టర్ గ్రామస్తు లందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీ నేడు అమలు కాకపోవడం నిరాశ కలిగిసు_న్నదని అన్నారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్కరికీ కూడా ఇళ్ల స్థలం ఇవ్వలేదని విమర్శించారు. సర్వే నంబర్లు 120, 121, 125లలో దాదాపు 50 ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో అక్రమ కబ్జాలకు గురవుతున్నా మండల రెవెన్యూ యంత్రాంగం నిశ్శేష్టంగా చూస్తోందని మండిపడ్డారు. గ్రామస్తులు ఒక గజం స్థలం ఆక్రమించినా కేసులు పెట్టే అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు 40-50 ఎకరాలు కబ్జా చేసినా చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నేరేడు చెరువు సత్యనారాయణ రాజు, నరసింహ రాజుల చేతుల్లో పూర్తిగా ఆక్రమించ బడిందని పేర్కొన్నారు. అరబిందో తత్వాలు కంకర క్రషర్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి చెందిన 5ఎకరాల భూమిని ఆక్రమించుకున్నా, రెవెన్యూ అధికారులు అవినీతి-అక్రమాలను కళ్లుమూసుకుని చూస్తున్నారని ఆరోపిం చారు. పెద్దకంజర్ల భూములపై సమగ్ర దర్యాప్తు జరిపి, కబ్జాలను అడ్డుకుని, పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభిం చాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఎం నాయకులు సాయిలు, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాగభూషణం, ముత్యాలు, మహిళలు సహా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయ్ మేరీ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

**తెలంగాణ పత్రిక : నవంబర్ 24.**

బోధన్ పట్టణంలో ఉన్న విజయ మేరీ హై స్కూల్ లోని. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున సాంకేతికపరమైన నైపుణ్యతి విద్యార్థుల సృజనాత్మకత మేధాశక్తి పెంపొదించడానికి వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్ ఫెయిర్ ) ఏర్పాటు చేయడం జరిగింది. సామాన్య శాస్త్ర ప్రదర్శనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలదారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రముఖులు విచ్చేసినారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో రూపొందించిన వివిధ ప్రదర్శన స్టాళ్లను ఎమ్మెల్యే వీక్షించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసు కొని విద్యార్థులను అభినందించారు. అనంతరం జిల్లా ట్రస్మా కమిటీ అధ్యక్షులు కొడాలి కిషోర్ కుమార్, సభ్యులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని గౌరవం గా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో జిల్లాలోని ఉన్న వివిధ మండలా ల ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎన్నో





రకాలైన పరికిరాలతో తయారు చేసిన ఆధునిక కరమైన ప్రదర్శనలు విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటు చేసినారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 500 సైన్స్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేసి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించారు. వీటిలో ముఖ్యమైనవి పర్యావరణం, నీటి సంరక్షణ, వాతావరణ కాలుష్యం, ఆధునిక పద్ధతుల్లో సేద్యం వంటివి విద్యార్థులు ప్రదర్శించారు. పలు స్టాళ్లను పరిశీలించి జిల్లా కలెక్టర్ విద్యార్థులతో వీటి ఉపయోగాలను చర్చించినారు. ఈ ప్రదర్శన భవిష్యత్తు లో విద్యార్థుల అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, బోధన్ ఎమ్మార్వో విటల్, ఎంఈఓ నాగయ్య,ఆర్ఐ నాగేశ్వరరావు,ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సిఐ వెంకటనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బీన్,మార్కెట్ కమిటీ చైర్మన్, శివ శంకర్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరావు గంగా శంకర్, నరేందర్, విజయ మేరీ స్కూల్ ఇంచార్జ్ గంగా శంకర్ ,మండలాలు ప్రవేట్ ప్రభుత్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల వ్యాపార అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు మంత్రి సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్, 24)**

మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి.. వారు వ్యాపార రంగంలో రాణించేలా వడ్డీ లేని రుణాలు అందజేస్తు న్నట్లు పంచాయతీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. భూపాలపల్లి నియోజక వర్గం కొత్తపల్లి గోరి మండల కేంద్రంలోని గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ



లక్ష్యమన్నారు.కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను వారిని ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా దేశ సమగ్రత, సమైక్యత కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. ఇందిరమ్మ పాలనే ఆదర్శంగా పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి గుత్తి కోయ గుడాల్లో సోలార్ విద్యుత్, బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తాం

**- రిలియబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం మంత్రి సీతక్క.**

**ఏటూరునాగారం(ములుగు) నవంబర్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ప్రతి గుత్తి కోయ గుడాల్లో సోలార్ విద్యుత్, బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తామని, అటవీ ప్రాంతంలో నివసించే వారు అటవీకి హాని కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండలం లోని బుటారం గుత్తి కోయ గూడెంలో రిలియబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారం తో చింతలపాడు, గుండంగా వాయ్, గంటలకుంట ల గుత్తి కోయలకు 208 బ్లాంకెట్స్, స్వెటర్లను రాష్ట్ర పంచాయతీ రాజ్,




గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రిలియ బుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారం తో చింతలపాడు, గుండంగా వాయ్, గంటలకుంట ల గుత్తి కోయలకు 208 బ్లాంకెట్స్, స్వెటర్లను అందించడం జరిగిందని అటవీ ప్రాంతాలలో నివసించే గుత్తి కోయలకు సేవ చేయాలని ఆలోచన తో ముందుకు వచ్చిన ట్రస్ట్ వారిని మంత్రి ప్రశంసించారు. గుత్తి కోయ గుంపులలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ ప్రాంతాలలో సోలార్ విద్యుత్ దీపాలను, బోర్లు వేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో రూపొంది స్తుందని తెలిపారు. అటవీ మధ్య ప్రాంతంలో ఉండే గుత్తి గుంపు ఆదివాసీలు ఇకపై ఎవరూ కూడా అడవిని హరించకూడదని దానికి మీరే సంరక్షకులు గా ఉంటూ అడవి తల్లితో ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది

**- రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి**

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 24 (తెలంగాణ పత్రిక):**

రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ వై ఎన్ ఆర్ పంక్షన్ హాల్ లో బాటసింగారం రైతు సేవ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాట సింగారం రైతు సేవ సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు తమ రుణాలను సకాలంలో చెల్లించి మళ్లీ రుణాలు పొందాలని సూచించారు. రైతు భరోసా ఇస్తూనే రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రేస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని అన్నారు. పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్నవారి నుంచి రుణాలు వసూలు చేయాలని పేద,మధ్యతరగతి వాళ్ళని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. రైతులకు నేను అండగా ఉంటానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి,సింగిల్ విండో డైరక్టర్లు,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,పలు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం మండల అధ్యక్షులు కిసర

**మోతె , నవంబర్ 24 తెలంగాణ పత్రిక**

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం మని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిసర సంతోష్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని సిరికొండ , నామ వరం , రాఘవపురం ఎక్స్ రోడ్డు , హుస్సేనాబాద్ , బుర్క చర్ల ,విభాళ్ళా పురం , గోల్ తండ సర్వారం గ్రామాలలో పాల్గొన్న అయన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన అనంతరం మాట్లాడుతూ పొదుపు సంఘం లో సభ్యులు గా ఉంటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పొదుపు సంఘం లో లేని వారికి కొత్తగా సభ్యులు గా చేర్చి లక్షాది కారులను చేయడం జరుగుతుందని చెప్పారు మండలం లో 972 పొదుపు సంఘాలు ఉండగా 10052 మంది సభ్యులు ఉన్నారని 18 సంవత్సరాలు పై బడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముది రెడ్డి మధుసూదన్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పరాజు సతీష్ , మాజీ ఉప సర్పంచ్ బొర్ర మధుసూధన్ , నంది గామ కృష్ణా రెడ్డి , గ్రామ కార్యదర్శి భూలక్ష్మి , గ్రామ పొదుపు సంఘాల సభ్యులు ,గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి**

**- నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం గ్రామాలవారీగా ఏవిధంగా ముందుకు వెళ్లాలో మండల స్థాయిలో ఉన్న కార్యకర్తలకు విస్తృత దిశా నిర్ధేశనం చేసిన అనంతరం ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గంద్యడపు రాజు కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు భూపతి సురేందర్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట యాదవ్ నాయకులు దయాకర్ రావు రాజేందర్ రామాంజ గౌడ్ చేరాల వెంకటస్వామి గౌడ్ వహీద్ శ్రీమతి లింగం యాదవ్ ఎగదండి స్వామి రెడ్డి మల్ల రాజనర్సు బండ రమేష్ వికాస్ మీను తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి.

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ఏటూరు నాగారం నవంబర్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 03, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్, 24)**

భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏసీ వాహనం రాయపల్లి గ్రామ శివారులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడి హన్మకొండ లోని ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దమ్మన్నపేట గ్రామానికి చెందిన సిద్ధ రాధ-కుమారస్వామి దంపతులను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును వారి కుమారుడు సిద్ధ కరుణాకర్ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

## పల్లె పకృతి వనంలో గంజాయి తొ పట్టుబడిన యువకులు

గొల్లపల్లి బుగ్గారం నవంబర్ 24తెలంగాణ పత్రిక

బుగ్గారం మండలంలోని గోపులాపూర్ పల్లె ప్రక్రుతి వనం గంజాయి తో పట్టు బడ్డ యువకులు ఏ1 సురజ్ కుమార్,సం18 ఏ2. రాహుల్ కుమార్, బీహార్ రాష్ట్రం చెందిన ఇద్దరు యువకులు గంజాయి తాగుతూ పట్టుబడిన ఇద్దరీ వద్ద 60 గ్రాముల గంజాయి స్వాధీన పరుచుకొని ఎన్డిపిఎస్ సెక్షన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో గంజాయి తాగిన, అమ్మిన, కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గంజాయి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్ఐ,జి సతీష్ తెలిపారు.

## అటవీ అధికారుల పై దాడి చేసిన వ్యక్తులు అరెస్టు

నిర్మల్ రూరల్ మండల్ రిపోర్టర్ నవంబర్ 24( తెలంగాణ దినపత్రిక)

నిర్మల్ రూరల్ SI లింబాద్రి కథనం ప్రకారం మేడిపల్లి గ్రామానికి చెందిన ఇద్దర అన్నదమ్ములు అయిన దేవల్ల మారుతి, దేవల్ల వెంకటేష్ అనువారు తేదీ 21 11 2025 రోజున వారిద్దరు కలిసి తమ యొక్క ట్రాక్టర్లు మేడిపల్లి గ్రామ అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా, మేడిపల్లి గ్రామం బీట్ అధికారి ట్రాక్టర్ను పట్టుకొనగా, ఇద్దరు నేరస్తులు కలిసి బీటు అధికారుల పై దాడి చేసి వారి యొక్క సెల్ ఫోన్ లాక్కొని దాన్ని ధ్వంసం చేసి బీట్ అధికారులను చంపుతామని బెదిరించినారు, ఇట్టి విషయంలో ఫిర్యాదు రాగా నిర్మల్ రూరల్ స్టేషన్ ఆఫీసర్ గారు కేసు నమోదు చేసి వారిని ఈరోజు జ్యూడిషియల్ రెప రిమాండ్కు పంపినారు.౹

## జనరల్ స్థానాలతో బీసీలు సరిపెట్టుకోవాలా?

- బీసీలకు ఆశ కల్పించి, రాజకీయంగా ఎదగకుండా కుట్ర
- హైకోర్టు తుది తీర్పు సాకుతో బీసీ 42 శాతం రిజర్వేషన్లకు పాతర

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 24



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జీవో 46 జారీ చేసి, రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. జీవో 46 ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి గరిష్టంగా 50 శాతం వరకు ఉండాలి. సుప్రీంకోర్టు, హైకోర్టు పలుమార్లు ఇచ్చిన తీర్పుల ప్రకారం, స్థానిక సంస్థల రిజర్వేషన్లు 50 శాతం మించి ఉండరాదు అనే నియమంతో కోర్టులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం జీవో 46ను ప్రవేశపెట్టింది. సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లకు సంబంధించి ఎస్టీ, ఎస్సీలకు 2011 జనాభా లెక్కలు పరిగణనలోకి తీసుకొని, బీసీలకు మాత్రం 2024 కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. వార్డు సభ్యుల విషయంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాల మొత్తానికి 2024 కులగణన జనాభాను ఆధారంగా తీసుకుని రిజర్వేషన్లు కేటాయిస్తామని చెప్పి అంతిమంగా బీసీల రిజర్వేషన్లకు పాతర వేశారు. కానీ వాస్తవంలోకి వచ్చేపాటికి గత ప్రభుత్వం బీసీలకు కల్పించిన రిజర్వేషన్ కంటే దారుణంగా కేటాయించిన ప్రస్తుత రిజర్వేషన్లు పై బీసీ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. రిజర్వేషన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి అని బీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దమ్మపేట మేజర్ పంచాయితీలో ఒకటోవ వార్డులో ఎస్టీ జనాభా లేని చోట ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చారు, 13 వ వార్డులో ఎస్సీలు లేని చోట ఎస్సీ రిజర్వేషన్ ఇచ్చారు, 14 వార్డులకు గాను ఒక్క 6 వ వార్డు కి మాత్రమే బీసీ రిజర్వేషన్ ఇచ్చి సరిపుచ్చారు. సర్పంచ్, వార్డు రిజర్వేషన్లు చూస్తే జనరల్ స్థానాల్లోనే బీసీలు పోటీ పడాలనే విధంగా ఉన్నాయి అని దమ్మపేట మండల బీసీ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. బీసీలను రాజకీయంగా ఎదగకుండా కుట్ర పన్నే విధంగా ఉన్నాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించిన తీరును తీవ్రంగా ఖండించారు.

## మల్లన్నపేట మల్లన్న జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి



తెలంగాణ పత్రిక నవంబర్ 14 జగిత్యాల జిల్లా ప్రతినిధి

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గొల్లపల్లి మం. మల్లనపేటలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అధికారుల ను ఆదేశించారు. నవంబర్ 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మల్లికార్జున స్వామిని దర్శించు కున్నారు., ఆయన వెంట డిఎస్పి రఘు చందర్, SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్,సి.ఐ రవి, ఎస్.ఐ క్రిషన్ సాగర్ రెడ్డి ఉన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

- మెడికల్ క్యాంపు ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాఫర్:





మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరమని, పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం లోని జగ్గన్న పేట గ్రామం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, లతో కలసి సిఎస్ఆర్ నిధులతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను, ఉచిత వైద్య శిబిరంను ప్రారంభం, కోటక్ మహేంద్ర వారి సహకారం తో 175 మందికి ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టుమిషనులు, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కురేందుల శంకర్, 8 మంది ఇతరులకు 9 యూనిట్లు పాడి గేదెలను (ఒక లక్ష నలుబై వేల రూపాయల సబ్సిడీ తో), ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం జంగాలపల్లి గ్రామం లో 20 కోట్ల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ రహదారి కి.టి . 0/0 నుండి 17/0, 19/5-24/030 వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత దోహదపడుతుందని, పాఠశాలల్లో ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి మహిళల ఆర్థిక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, దానిలో భాగంగానే మొట్టమొదటగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం , మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులుగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశానికి చేసిన కృషి పేద ప్రజలకు చేసిన సేవ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఇందిరా మహిళ సంఘాలను ఏర్పాటు చేసి వారికి అనేక విధాలుగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి లో దూసుకుపోవాలంటే గ్రామ ప్రజలలో ఐక్యతగా ఉండాలని , గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం ప్రగతి రథంలో ముందంజలో ఉంటుందని రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. జగ్గన్నపేట గ్రామంలోని ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని సదుద్దేశంతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించడం జరిగిందని, మెడికల్ క్యాంప్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ములుగు ప్రాంత అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. 20 కోట్ల రూపాయల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. జంగాలపల్లి జంక్షన్ ను 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, 150 కోట్ల రూపాయలతో టూరిజం విలేజ్ ను, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ , నర్సింగ్ కాలేజ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రాంతం రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా వ్యాపార ఉపాధి రంగంగా ఎంతో ఉపయోగపడుతుందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భాల్లో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాలు వారికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. స్వయం ఉపాధి పై జీవనం సాగిస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్న మహిళ స్ఫూర్తి కథలు గ్రామస్తులకు వివరించారు. ములుగు గ్రామానికి చెందిన ఒక మహిళ రోజు చేపల ను విక్రయిస్తూ అర కొర సంపాదనతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగం కల్పించాలని తరచూ కలెక్టర్ కార్యాలయానికి వచ్చేదని, ఆ మహిళాకు పది లక్షల రూపాయల ఫిష్ రిటైల్ యూనిట్ ను మంజూరు చేయగా, రామప్ప సరస్సు వద్ద చేపలను కొనుగోలు చేసి ఆ వెహికిల్ ద్వారా అనేక ప్రాంతాలలో చాపలతో చేసిన వివిధ రకాల చేపల వంటకాలను అమ్ముతూ రోజు ఎనిమిది వేల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంటుందని ఆ యూనిట్ ద్వారా తమ కుమారుడికి కూడా ఉపాధి అందుతుందని, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇలా అనేకమంది మహిళలు ఆ వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని చరిత్రను తిరగరాస్తు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఏ పి ఎం శ్రీనివాస్, రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కోటక్ మహేంద్ర ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

- బీజేపీ రాష్ట్ర నాయకులు ఓర్సు వేళంగి రాజు పిలుపు.
- బిజెపిపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన వంగవీటి శ్రీనివాస్ కి ఘన సన్మానం.

కోదాడ : నవంబర్ 24 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు ఓర్సువేళంగి రాజు ఇంటివద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేళంగిరాజు మాట్లాడుతూ.. రేపు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా మై భారత్ అధికారుల ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ కు చెందిన రాజ్యసభ సభ్యులు కేవీ సింగ్ దేవ్ జాల హాజరవుతున్నారని తెలిపారు. రేపు ఉదయం 9 గంటలకు కోదాడ బోయ్స్ హై స్కూల్ నుంచి విష్ణు రామ్ థియేటర్ వరకు యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన వంగవీటి శ్రీనివాస్ కు శాలవాకప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి పురుషోత్తం, కో కన్వీనర్ సుంకర లింగ రెడ్డి, కట్టుకోజ్ నాగేంద్ర చారి, అంబటి సుధాకర్ రెడ్డి, కొండ శ్రీనివాస్, వంగాల పిచయ్య, ఇస్లావత్ రవి నాయక్, దేవునూరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- టీబీజీకేఎస్, చీఫ్ జనరల్ సెక్రెటరీ, కాపు కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 24 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల "హక్కులను కాలరాసేందుకు, భారత పారిశ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురు లేకుండా చేయడానికే కేంద్ర ప్రభుత్వం నూతనంగా 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కార్మికసంఘాల నాయకులు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని శేషగిరిభవన్ లో కార్మిక నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో, వ్యతిరేకిస్తున్నా యన్నారు. కొత్త కోడ్స్ ను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ నెల 25న అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ఈ నెల 26 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం 3.30కు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటీయుసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్యనాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు సారయ్య సీఐటీయూ నాయకులు మంద నర్సింహా రావు, ఐ ఎన్ టి యు సి, నాయకులు ఆల్బర్ట్, ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు పీతాంబరం, క్రిస్టోఫర్, వంగా వెంకట్, రమణ మూర్తి, తుమ్మ శ్రీను,జాఫర్, అశోక్, సూర్య నారాయణ, రవి,ఐలయ్య, వీరస్వామీ, రాములు, మధుసూదన్, జాన్సన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.